THE ANDHRA PATRIKA, MADRAS.

అరవ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.



23-2-51

ఆంధ్రపత్రిక

300253

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్ర పత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పీడిపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేఁ గణింపబడినది.
ఈ సంవత్సరం పంచాంగంలో దాంద్రమాన, దృక్సిద్ధాంతాంత్రకారం గుణింపబడిన రెండుపద్ధతుల తిథి, నక్షత్రాదులు పేర్కొనుగా చూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు. ప్రతి 1-కి 0-4-0. 100-కి 16-0-0. 1000-కి 150-0-0.
రైలుఖర్చులు ప్రత్యేకం. 1000 కాపీలు ఒకేదఫా కొనువారి విరుగుమా ముఖపత్రమున ముద్రించబడును. వివరములకు వ్రాయండి :
మేనేజరు - ఆంధ్ర పత్రిక, మద్రాసు 1.

Regd. No. M. 1118 | సంపుటం 37. సంచిక నెం. 315 | వికృతి సం॥ మాఘ బ॥ ద్వితీయ శుక్రవారం 23—2—1951 | విడిపత్రిక వెల 1 అణా.

ఏప్రిల్ నుంచి అన్ని తరగతుల రైల్వేప్రయాణం ఛార్జీల హెచ్చింపు

'ఇండియాకు ధాన్యం సరఫరా చేయాలి'

కాంగ్రెస్‌కు హెండర్సన్ అభ్యర్థన

వాషింగ్టన్, ఫిబ్రవరి 21: "ఇండియాలో కరవు సంభవించకుండా చేసే నిమిత్తం సహాయం చేయవలసినదని అమెరికాను అభ్యర్థించడం భారత ప్రభుత్వానికి సులభమైన పనికాదు" అని ఇండియాలోని అమెరికా రాయబారి లాయ్ హెండర్సన్ నేడు ప్రకటించారు.

ఇండియాకు తోడ్పడే నిమిత్తం ఆహార ధాన్యాలు పంపడానికి అనుమతించవలసినదని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెసును అభ్యర్థించారు. ఆ అభ్యర్థనను అంగీకరించమని కాంగ్రెసును కోరుతూ, ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల సంఘానికి ఢిల్లీనుండి పంపిన సందేశంలో హెండర్సన్ ఇలా తెలియ పరిచారు:— "ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలు పోగొట్టు కొనడంకన్న ఆకలి బాధవల్ల మరణించడమే భారతీయులకు హర్షణీయమైనది."

హెండర్సన్ సందేశంలో ఇంకా యిలా అన్నారు:— "ఇండియా అభ్యర్థన సంపూర్ణముగా సమంజసమైనదని న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయము, కలకత్తా, బొంబాయి, మద్రాసులలోని కౌన్సిల్ కార్యాలయములు విశ్వసిస్తున్నవి.

"ఇండియా ఎన్నో చిక్కులనుఎదుర్కొంటున్న సమయంలో అమెరికా ఈ సహాయం చేయడానికి సిద్ధపడితే భారతీయులపట్ల ప్రత్యేక ఆదరణ కలుగుతుంది. అమెరికాపట్ల సద్భావం ఏర్పడుతుంది.

"ఇండియా, అమెరికాలు ప్రపంచంలోని రెండు గొప్పదేశాలుగా తరతరాలవరకు స్నేహభావంతో జీవించవలసి వున్నది. ఆహారభారత విషయంగా ఉన్నప్పుడు ఇండియా సహాయంచేయమని అభ్యర్థించింది. ఈ అభ్యర్థనను అమెరికా మన్నించడంవల్ల ఈ ఉభయదేశాల మధ్య సద్భావం నెలకొంటుంది."

ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి ఉద్బోధ

"ఇండియా కోరిన 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పంపకపోతే భారతదేశంలో చాలమంది ఆకలి బాధవల్ల మర

(2-వ పేజీ చూడుడు)

'మద్యనిషేధం అమలు జరపండి'

—(o)—

పసిఫిక్ ద్వీప మహిళల విన్నపం

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 21: పాలూ ద్వీపవాసులైన స్త్రీల సమితి ధర్మకర్తృత్వ సంఘానికి తమ ద్వీపంలో మద్యనిషేధాన్ని అమలుజరుపవలసిందని విజ్ఞప్తి చేసుకున్నారు.

ఈ దీవి పసిఫిక్కు సముద్రంలో అమెరికన్ ధర్మకర్తృత్వంక్రిందవుంది.

1951-52 బడ్జెట్ ప్రతిపాదన: రవాణా రేట్లుమాత్రం మామూలే

దాదాపు 22 కోట్లు మిగులురావచ్చని గోపాలస్వామి అయ్యంగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భారత ప్రభుత్వ రైల్వేశాఖామంత్రి యన్. గోపాలస్వామిఅయ్యంగారు; నేడు పార్లమెంటులో 1951-52 రైల్వే బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ వచ్చే ఏప్రిల్‌నుంచీ, రైల్వే ప్రయాణీకుల ఛార్జీలు హెచ్చించదలచామని వెల్లడించారు.

ఈ హెచ్చింపు మూడవ తరగతి ప్రయాణీకులకు, మైలుకు 1 దమ్మిడి, ఇంటర్ తరగతికి మైలుకు ఒకటిన్నర దమ్మిడీ, రెండవ తరగతికి మైలుకు 2 దమ్మిడీలు, మొదటి తరగతికి మైలుకు 3 దమ్మిడీలు ఉంటుందని తెలియజేశారు.

మూడవసారి తను ప్రతిపాదిస్తున్న యీ బడ్జెట్ తన హయాంలో కడపటి రైల్వే బడ్జెట్ కాగలదని, 52-53 బడ్జెట్ వచ్చే యీలోపుగా, అమూల్యమైన యీ జాతీయసంస్థ నిర్వహణను, తనకంటె సమర్థులు, యువకులైనవారిచేతుల్లో పెట్టగలనని ఆశిస్తున్నానని, అయ్యంగారు అన్నారు.

ప్రయాణపు చార్జీల హెచ్చింపువల్ల, సుమారు 19 కోట్ల రూ.లు ఆదాయం అదనంగా లభించగలదని, యీ మొత్తంగూడా కలుపుకొని 51-52 బడ్జెట్‌లో సుమారు 21.85 కోట్ల రూ.లు మిగులు రావచ్చునని వెల్లడించారు.

వర్తమాన సంవత్సరం బడ్జెట్ విషయం ప్రస్తావిస్తూ, మొత్తం ఆదాయం 263.40 కోట్ల రూ.ల వరకూ ఉండునని, అనగా బడ్జెటులో అంచనా వేసిన మొత్తముకంటె 31 కోట్ల రూ.లు అదనంగా లభించినదని నిర్వహణ వ్యయంగూడా బడ్జెట్ అంచనా మొత్తం 165.9 నుండి 180.81 కోట్ల రూ.లకు పెరగవచ్చునని తెలియజేశారు. వర్తమాన సంవత్సరం బడ్జెట్‌లో అంచనా వేసిన మిగులు, 14.01 కోట్ల రూ.ల మొత్తం 14.24 కోట రూ.లకు పెరిగినదని చెప్పారు.

1951-52 బడ్జెట్ అంచనాల ప్రకారం,

(3-వ పేజీ చూడుడు)

రైల్వే బడ్జెట్ సంగ్రహ స్వరూపం

ఆదాయం: ప్రయాణపుఛార్జీ హెచ్చింపువల్ల వచ్చే మొత్తం కలుపుకొని:— 279.50 కోట్ల రూ.లు నిర్వహణ వ్యయం మొత్తం: 216.97 కోట్ల రూ.లు మిగులు :. 62-53 కోట్ల రూ.లు. చిల్లర ఖర్చులు 7.31 కోట్ల రూ.లు. జనరల్ రెవెన్యూకి యిచ్చే 33.37 కోట్లు పోగా తేలే నికరం మిగులు 21.85 కోట్లు. ఇది డెవలప్‌మెంటు నిధికి 10 కోట్ల రూ.లు, రెవెన్యూ రిజర్వునిధికి 11.85 కోట్ల రూ.లు వంచబడును.

1952 మార్చికి రిజర్వుఫండు మొత్తం 160-88 కోట్ల రూ.ల వరకు ఉండునని రైల్వేమంత్రిగారు చెప్పారు.

ప్రయాణ ఛార్జీల హెచ్చింపు

మూడవతరగతి	1 మైలుకు	1	దమ్మిడి.
ఇంటర్ తరగతి	..	1½	..
రెండవ తరగతి	..	2	..
మొదటి తరగతి	..	3	..

రైల్వే ప్రయాణపుచార్జీలనుహెచ్చింపదలచినట్లు రైల్వేమంత్రి గోపాలస్వామి అయ్యంగారు బడ్జెట్ ప్రతిపాదన సందర్భంలో వెల్లడించగానే సభ్యులంతా "వద్దు" "వద్దు" అని కేకలుపెట్టారు. కొంత మంది సభ్యులు "యిదిదో పీడీ పేయుడమే" ననిగూడా అన్నట్లు వినవచ్చినది.

అధికాహారోత్పత్తి ఉద్యమం విఫలమైనదని రిజర్వుబ్యాంకు నివేదిక

గతతొమ్మిది సంవత్సరాలకృషి సమీక్ష

బొంబాయి, ఫిబ్రవరి 21: ఎనిమిది, తొమ్మిది సం॥ నుండి అమలులో నున్న అధిక ఆహారోత్పత్తి ఉద్యమమువల్ల భారతదేశములో ఆహారోత్పత్తి స్థిరముగా హెచ్చలేదని బొంబాయి రాష్ట్రములో రిజర్వు బాంకు వారు గావించిన ఆహారోత్పత్తి పరిశీలనవల్ల తెలియుచున్నది. ఆహార పైర్లక్రిందనున్న భూమి హెచ్చినప్పటికి బాగా పంటలుపండిన సంవత్సరములతో పోల్చిచూచిన యెడల ఆహారోత్పత్తి కొద్దిగా తగ్గుచూపినట్లు రిజర్వు బాంకు పత్రిక కట్టకడపటి సంచికలో ప్రకటితమైన ఈసర్వే తెలుపుచున్నది. ఈ ఉద్యమములో ఖర్చుపెట్టిన ద్రవ్యమునకు తగిన ప్రతిఫలము చేకూరినట్లు కనిపించుటలేదని సర్వే తెలుపుచున్నది. బ్రహ్మాండమైన యీ పనిని నిర్వర్తించుటకు అవసరమైన ద్రవ్యము ప్రభుత్వమువారికి లేకుండెనని, ఉన్న ద్రవ్యమును కూడ సరిగా వినియోగించలేదని, యీద్రవ్యములో కొంత భాగమును ఆహారేతర పంటల ఉత్పత్తికి వినియోగించిరని రిజర్వు బాంకువారు చెప్పుచున్నారు. అధిక ఆహారోత్పత్తి కియిచ్చిన ద్రవ్యము సరిగా వినియోగమగునట్లు ప్రభుత్వమువారు చూడక పోయిరని,

(2-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ జనవాక్య నిర్ధారణ సమస్య

మండలిలో ఆంగ్లోఅమెరికన్ తీర్మానం

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 21: కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి భద్రతామండలిలో నేడు బ్రిటిష్ అమెరికన్ తీర్మానం ప్రతిపాదించబడినది. యథేచ్ఛగానూ, నిష్పక్షపాతంగానూ జరిగే జనవాక్య నిర్ధారణద్వారా ఈ సమస్య పరిష్కారం కావలెనని, సైనికోపసంహరణ కార్యక్రమాన్ని అమలుజరిపేనిమిత్తం భద్రతామండలి ఐక్యరాజ్యసమితి తరఫున ఒక ప్రతినిధిని నియమించవలెనని, ఈ తీర్మానం ప్రతిపాదిస్తున్నది. సైనిక ఉపసంహరణకు, జనవాక్య నిర్వహణకు అనువుగా సమితి సభ్యత్వంగల రాజ్యాల సేనలను తీసుకోడానికిగాని, లేక స్థానికంగానే సైనికుల నిర్మాణానికిగాని వున్న అవకాశాన్ని ఈ ప్రతినిధి పరిశీలించవలసివుంటుంది.

నేడు ఐక్యరాజ్యసమితియొక్క భద్రతామండలిలో కాశ్మీరుసమస్యా పరిష్కారము నిమిత్తమై అమెరికాప్రతినిధి ప్రతిపాదించ దలచిన ఆంగ్లోఅమెరికన్ తీర్మానముయొక్క చిత్తుప్రతి నేడు బాహులు చేయబడెను. ఆ తీర్మానము యీ క్రింది రీతిగా నున్నది.

1950 మార్చి మాసములో భద్రతామండలి చేసిన తీర్మానము ననుసరించి ఇండియా పాకిస్తానుల తరఫున సమితి ప్రతినిధిగా వ్యవహరించుటకై నియమింపబడి యుండిన సర్ ఓవెను డిక్సనుగారి నివేదికను స్వీకరించి గమనించిన పిమ్మట:—

ఇండియాపాకిస్తానుల మధ్యవర్తిత్వంకొరకై ఐక్యరాజ్య సమితిచే నియమింపబడిన కమిటి 13-8-48 తేదీని 5-1-49 తేదీనిచేసినతీర్మానములలోనిఅంశములనున్నూ భద్రతామండలియొక్క 14-3-50 తే తీర్మానములోని అంశములనున్నూ ఇండియా పాకిస్తాను ప్రభుత్వములు ఆమోదించినవనియు, ఐక్యరాజ్యసమితియొక్క యామనాన్యమున స్వేచ్ఛగా నిష్పాక్షికముగా జరుపబడగల జనవాక్య నిర్ధారణ పద్ధతిని ప్రజాస్వామ్య పద్ధతులమూలంగా జమ్మూ, కాశ్మీరులు చేసిన సంస్థానముయొక్క భవిష్యత్తును నిర్ణయించవలెనను కోరికను ఇండియా పాకిస్తాను ప్రభుత్వములు రూఢిపరచినవనియు గ్రహించిరి.

జమ్మూ కాశ్మీరు స్వరూపమును సంబంధములను నిర్ణయించు నిమిత్తమై రాజ్యాంగపరిషత్తు నొకటి సమావేశపరచవలెనని పీఠాధ్యక్షుచేయుచు జమ్మూ కాశ్మీరుల జాతీయ మహాసభయొక్క ప్రధాన మండలి, 27-10-50 తేదీని ఒక తీర్మానము చేసిన సంగతిని గ్రహించి:

అట్టి రాజ్యాంగపరిషత్తును సమావేశపరచుటకై చర్యజరుపవలెనని బాధ్యతగల అధికారులు చేసిన ప్రకటనలను గ్రహించి, మరియు అట్టి రాజ్యాంగపరిషత్తు తొలూకు సభ్యులు ఏ ప్రాంతములో నుండి ఎన్నుకోబడుదురో అది జమ్మూ కాశ్మీరులకు చెందిన మొత్తము ప్రాంతములోని ఒక భాగముమాత్రమే అయియున్నదని గ్రహించి—

అయిక్యరాజ్య సమితి యామనాన్యమున జరపబడునట్టి స్వతంత్ర నిష్పాక్షిక జనవాక్య నిర్ణయము నెడి ప్రజాస్వామ్య పద్ధతిద్వారా, వ్యక్తీకరింపబడు ప్రజాసంకల్పము ననుసరించి జమ్మూ కాశ్మీరులతో కూడిన సంస్థానముయొక్క అంత్యపరిష్కారము జరగతలపడ

(2 వ పేజి చూడుడు)

ఇండియా పాకిస్థాన్ వ్యాపార ఒప్పందం రచన త్వరలోనే సమాప్తి

కరాచీ సంభాషణలు దాదాపు పూర్తి అయినట్లే

కరాచీ, ఫిబ్రవరి 21: వాణిజ్య ఒడంబడికకై గత సోమవారము నుండి పాకిస్థాన్ భారత రాయబారుల మధ్య జరుగుచున్న సంభాషణలు పూర్తియైనట్లే నని నేటి మధ్యాహ్న సమావేశానంతరము పాకిస్థానీ అధికార వర్గములవారు చెప్పిరి. రేపో, ఎల్లుండో ఈ ఒడంబడిక రచన పూర్తియగునని యీవర్గముల వారనిరి.

నేటి సమావేశము రెండవ సమావేశము. ఇది సరకువలె గాక నేడు ఉభయదేశముల ప్రతినిధులు మధ్యాహ్నసమయమున ఒక్కసారి మాత్రమే సమావేశమైరి. ఉదయం పాకిస్థాన్ రాయబారవర్గ నాయకుడు ఇక్రాముల్లాగారు పాక్ వాణిజ్యశాఖ మంత్రి ఫజ్లుల్ రహమాన్ గారితో సంప్రదించిరి. ఈఒడంబడిక ననుసరించి ఉభయదేశముల మధ్య వాణిజ్యము సాగించు పద్ధతికి సంబంధించిన సూక్ష్మవివరములను గూర్చి, అనగా కొన్ని వస్తువులను ఓపెన్ జనరల్ లైసెన్సు క్రిందికి తీసికొనిరావలెనా లేక లైసెన్సుల ద్వారా ఆవస్తువులను పాకిస్థాన్‌నుండి ఎగుమతిచేయవలెనా? అను విషయమును గూర్చి ఇక్రాముల్లాగారును రహమాన్‌గారును చర్చలు జరిపిరని తెలియుచున్నది.

ఎన్. ఆర్. పిళ్లై ప్రకటన

సభవారు ఇంకను ఎగుమతి కొదగినవస్తువుల విషయము, ధరల విషయము చర్చించుచున్నారని భారత రాయబార వర్గ నాయకుడు శ్రీ ఎన్. ఆర్. పిళ్లైగారు నేటి సభ సమాప్తమైన తరువాత పి. టి. ఐ. వారితో చెప్పిరి. అమ్ము వస్తువులకు, కొను వస్తువులకు ద్రవ్యము యే రూపమున చెల్లింపవలెను? అను విషయము సభవారు చర్చించు మూడవ విషయము, ఆఖరు విషయముగా నుండునని పిళ్లైగారనిరి.

సభా చర్చలు సరళముగాను, సంతృప్తికరముగాను సాగుచున్నప్పటికి, ఈచర్చలుమొదట అనుకొన్నదానికంటె యెక్కువ కాలము జరుగునట్లు కనిపించుచున్నదని ఆయన చెప్పెను. ఈఒడంబడికక్రింద పాకిస్థాను ఎగుమతిచేయు వస్తువులలో ఎవరికి ఏ వస్తువులు, ఏరకపు వస్తువులు కావలెనో భారత రాయబారవర్గమువారు భారతదేశమునందలి వివిధ వాణిజ్యకేంద్రములవారినడిగికనుగొనుచున్నారని తెలియుచున్నది. ఈ ఒడంబడికక్రిందికి వచ్చు వస్తువులలో ప్రభుత్వమువారు స్వయముగా వ్యాపారముచేయు వస్తువులు బహుకొద్దిమాత్రమే యగుటచేత చర్చలలో ధరలు ప్రధాన స్థానమాక్రమించలేదని అభిజ్ఞ పాకిస్థానీ వర్గములవారు చెప్పిరి. పాకిస్థానువారు కంట్రోలుచేసిన ఆహార ధాన్యములు, భారతదేశము కంట్రోలుచేసిన బొగ్గు ఒడంబడికక్రిందికి వచ్చుచున్నవి. ఈ ఒడంబడిక ననుసరించి పాకిస్థాన్ నుండి ఎగుమతియగు జనపనారకు భారతదేశము నెల్లించు ధర జనపనార ఆర్డినెన్సు ననుసరించి పాకిస్థాన్ ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు తగ్గగూడదను ఒక్కమరతు మాత్రము విధింపబడినదని ఈ వర్గములవారు చెప్పిరి. ప్రత్తినిగూడి ఒడంబడికలో చేర్చెదరు. ఐనప్పటికి భారతదేశము కోరునంత పాకిస్థాన్ ప్రత్తి భారతదేశమునకు లభించదనుట నిశ్చయమని విశ్వసనీయమైన వర్గములవారు చెప్పుచున్నారు. ప్రత్తి ధరలు యిప్పుడు మిన్నుముట్టుచుండుటచేత పాకిస్థాను ధరలను యింకా పెంచుట అసంభవమని భావించుచున్నారు.

ఈఒడంబడిక విడుదలతోబాటుగాని, ఒడంబడిక విడుదలయైన వెంటనేగాని ముఖ్యమైన ప్రకటన జరుగునని, అది కేవలము వాణిజ్య సంబంధమైనదిగా నుండదని వీరు అనుకొనుచున్నారు.



గంటల పంచాంగం

వికృతి సం॥ మాఘ బ॥ ద్వితీయ
1951 సం॥ ఫిబ్రవరి 23 శుక్రవారం
శు॥ విదియ రా 1-41 పూర్వాభ 10-18 వర్జ్యం సా 5-27 ల 7-2 కు.
బ॥ తృతీయ ఫిబ్రవరి 24 శనివారం
శు॥ తృతీయ రా 12-35 ఉత్తర 10-6 వర్జ్యం సా 6-18 ల 7-52 కు.

ఆంధ్రపత్రిక

ఓడలేయని యనంతంబైన నరవరు.
యుద్ధప్రియము తన మనంబున తగు దా
నొందుంతు నవిపేయనునికి పరాయణము
నరమదర్మిపథముం కెల్లన్. (మహాభారతము)

వికృతి సం॥ మాఘ బ॥ ద్వితీయ
శుక్రవారం

బ్రిటన్, అమెరికా తీర్మానం

కాశ్మీరుకమిషన్‌ను రద్దుచేసి సర్ ఓవెన్ డిక్సన్‌ను మధ్యవర్తిగా భద్రతామండలియు నియమించి 11 మాసములైనది. సర్ ఓవెన్ తన కృషి విఫలమైనదని భద్రతా మండలికి నివేదించి ఆరు మాసములైనది. ఈ లోపున కామన్వెల్తు ప్రధాన మంత్రులు పాకిస్తాన్ ప్రధానమంత్రి ఒత్తిడిపై కాశ్మీర్ సమస్యా పరిష్కారమునకు ఒక పథకమును తయారు చేసెను. నెహ్రూ, లియాఖత్ అలీఖాన్ ఇరువురు ఈ పథకమును నిర్నిబంధముగ అంగీకరింపలేదు. తత్ఫలితముగ భద్రతామండలే తిరిగి ఈ సమస్యాపరిష్కారమునకు పూనుకొనవలసివచ్చెను.

సర్ ఓవెన్‌డిక్సన్ తన నివేదికను సమర్పించి ఆరు మాసములైనను భద్రతామండలి ఈ నివేదికను చర్చింపలేదు. భద్రతామండలి ఆ నివేదికను ఆమోదించిన పాకిస్తాన్ కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపినట్లు అంగీకరింపవలసివచ్చును. మండలి అట్లు తీర్మానించినతరువాత ఉత్తర కొరియా, చైనాలపై జరిపిన చర్యలనే 'ఆజాద్' కాశ్మీర్, పాకిస్తాన్‌లపై జరుపవలసియుండును. పాకిస్తాన్‌ను అట్లు ఖండించిన మిగత ముస్లిం రాజ్యములు తమకు ప్రతికూలమగునని పశ్చిమ రాజ్యముల భయము. అందుకు తగినట్లే ఇటీవల ప్రపంచ ముస్లిం సమావేశము అని కరాచీలో ఒక సభను జరిపినది పాకిస్తాన్. కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందవలెననే ఈ 'మహాసభ' తీర్మానించినది. ఈ ధోరణిలోనే సమితినికూడ ఈ సభ హెచ్చరించినది.

ఈ విషమావస్థనుండి పాకిస్తానుకు అసంతృప్తి కలుగకుండ బయటపడవలెనను ఆత్రముతో అమెరికా, బ్రిటన్‌లు భద్రతామండలిలో ఒక తీర్మానమును ప్రతిపాదించెను. సర్ ఓవెన్, కామన్వెల్తు ప్రధానమంత్రుల సభ, సూచించిన పరిష్కార మార్గముల నన్నింటినిచేర్చి ఒక వికృతమైన పరిష్కారమును ఈతీర్మానము సూచించుచున్నది. డిక్సన్ వారసునిగ ఒక సమితిప్రతినిధిని నియమించవలెనట. రాజీకి వారు జరుపు ప్రయత్నములు విఫలమైనవుడు, అంతర్జాతీయ న్యాయస్థానము ఒక పరిష్కర్తను నియమింపవలెనట! అందరు ఆ పరిష్కర్త తీర్పులకు బద్ధులుకావలెనట. ఈ ప్రతిపాదనలన్నింటిని కాశ్మీరు ప్రజలు ఇదివరకెన్ని పర్యాయములో తిరస్కరించిరి. వాటినే బ్రిటన్, అమెరికాలు నేడు తిరిగి ప్రతిపాదించుట నిరర్థకము. 'డిక్సన్ నివేదిక' పై మండలి నిర్ణయము చేయవలసిన అగత్యము లేకుండ చేయుటే ఈ తీర్మాన ప్రతిపాదకుల ఉద్దేశ్యము. డిక్సన్ నివేదికను ఆమోదింపక మండలి ఎట్టి చర్య తీసుకొన్నను, భారతదేశము అందుకు నమ్మతింపదు.

అసిస్టెంటు హెడ్మాస్టర్ల అలవెన్సు

జీతముగ ఎంచవలెనని ప్రభుత్వ వుత్తర్వు

మదరాసు, ఫిబ్రవరి 21: స్థానిక సంస్థలు యిండెడ్ సంస్థల క్రింద సెకండరీ స్కూళ్లలో పనిచేయు అసిస్టెంటు హెడ్మాస్టర్లకు ఇచ్చుచున్న రు 15 ల స్పెషల్ అలవెన్సును కరువుభృత్యము, ప్రావిడెంటు ఫండ్ తెక్కలకు జీతముగ ఎంచవలెనని ప్రభుత్వమువారు వుత్తర్వులు జారీచేసిరి.

ఎన్నికల తగాదాల పరిష్కారము

పాటిల్‌గారి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 21: ఇటీవల జరిగిన ఆంధ్రకాంగ్రెసు ప్రతినిధులు ఎన్నిక సందర్భములో ఏర్పడిన వివాదములను పరిష్కరించు శాశ్వత జిల్లా ట్రిబ్యునల్స్‌కు కాకరాష్ట్ర ట్రిబ్యునల్‌కే నెందునట్లు ఈ తగవులు జారీచేయమని, ఏ. ఐ. సి. సి. ప్రతినిధి ఎస్. కె. పాటిల్‌గారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి కె. ఎల్. సింహాగారికి సూచన చేసియుండిరి. దీని పర్యవసానముగా జిల్లా ట్రిబ్యునల్స్ అధీనములో నున్న వివాదములు, తత్సంబంధ దస్తావేజులతో సహా రాష్ట్ర ట్రిబ్యునల్‌కు హైదరు పెట్టమని కె. ఎల్. సింహాగారు అన్ని జిల్లా ట్రిబ్యునల్స్‌కును తాఖీదులు పంపియున్నారు. (యు. పి. ఐ.)

ప్రకాశంగారూ వారి అల్లరి అనుచరుల సమాధానాలు

పార్టీలో చర్చిస్తామని పార్టీనాయకుని ప్రకటన

నెన్నపట్నం, ఫిబ్రవరి 22: మంత్రులపై ఆరోపణలనుగూర్చి మద్రాసు అసెంబ్లీలో ప్రకాశంగారు లెచ్చిన తీర్మానమునుగూర్చి తాము ఆడిగిన సంజాయిషీకి వారూ, వారి అల్లరుల అనుచరులు పంపిన సమాధానములూ ఫిబ్రవరి 26 వ తేదీన కార్యవర్గసభలోనూ, కాంగ్రెసుపార్టీ సమావేశములోను చర్చింపబడునని నేడు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారు పత్రికా ప్రతినిధులకు తెలిపిరి.

నాటకాలకు వినోదాల పన్ను మినహాయింపు

నెన్నపట్నం, ఫిబ్రవరి 22: నాటక కళ ఉద్ధరణకుగాను నాటకాలకు వినోదాలపన్ను మినహాయింపుచేస్తూ మద్రాసు ప్రభుత్వం వారు నిర్ణయించినారని, త్వరలో ఒక ప్రకటన జరుగ గలదనియు తెలియుచున్నది.

విజయవాడలో రేషనింగు

ప్లీడర్ గుమస్తాల ప్రాతికూల్యం

విజయవాడ, ఫిబ్రవరి 19: విజయవాడ ప్లీడరు గుమస్తాల సంఘంవారు, విజయవాడ మినులు ప్రదేశములోయందు పట్టణము గనుక విజయవాడలో రేషనింగు పెట్ట అవసరము లేదనియు పెట్టే యెడల బ్లాకుమార్కెట్టు హెచ్చిపోయి ప్రజలు చాలా యిబ్బందులపాలయెదరని, కనుక రేషనింగు పునఃసంరంభపరచవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

'చక్కెర ఫ్యాక్టరీలను కొన్నిటిని దక్షిణదేశానికి మార్చడం మంచిది'

పార్లమెంటులో మున్షీగారి సూచన: ఎన్నికల జాబితాలపై సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ప్రభుత్వంవారు అనుసరిస్తున్న పంచదార విధానాన్నిగూర్చి, ఎన్నికల జాబితాలను తయారు చేయడంలో తోచిన దోషములను గూర్చి, సంస్కృత భూయిష్టమైన హిందీని ఉపయోగించడంలోని ఔచిత్యానౌచిత్యాలనుగూర్చి నేడు పార్లమెంటులో చర్చలు జరిగాయి.

1950-51 సంవత్సరానికని అభ్యర్థించిన సప్లిమెంటరీ గ్రాంటుల సందర్భంలో పార్లమెంటు ఈచర్చలకు దిగింది. ఈగ్రాంటుల మొత్తం 23 కోట్ల రూపాయలు.

ఈసందర్భంలో మాట్లాడుతూ భారత వ్యావసాయిక మంత్రి శ్రీ కె. ఎం. మున్షీ పంచదార పరిశ్రమను సారవంతమైన భూములకు మార్చవన్నా మార్చాలని, లేకపోతే పశ్చిమ యు. పి. లో వెనుకకు తోటలను వెయ్యవన్నా వెయ్యాలని, అన్నారు. పంచదార సమస్య సవ్యంగా పరిష్కారం కావడానికి ఇది ఒక్కటే సరియైన మార్గంగా తనకు గోచరిస్తున్నదని ఆయన పార్లమెంటు వారికి విశదం చేశారు.

ఇంతకు పూర్వం రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలు జరపడం విషయమై ప్రభుత్వం అభ్యర్థించిన 15 లక్షల 53 వేల రూపాయల డిమాండును పార్లమెంటు వారు మంజూరు చేశారు. ఈసందర్భంలో అతి తీవ్రమైన చర్చలు జరిగాయి.

ఈచర్చలు ముఖ్యంగా హిందీని సంస్కృతభూయిష్టం చేయడాన్ని గూర్చినవి. అట్లా చేయడం మంచిదికాదని, ఓటర్ల జాబితాల పట్టీలలో వినియోగించిన హిందీని తాను అర్థం చేసుకోలేకపోయినానని ఫ్రాంక్ ఆంథోనీ అన్నారు. తనకు హిందీ రాకపోవడంవల్ల ఇది జరగలేదని, ఖూనీ కేసులలో తాను హిందీలో వాదించిన సందర్భాలు వున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వం వినియోగిస్తున్న హిందీ సంస్కృత భూయిష్టంగా వుండటమే తన ఈ అర్థం కాకపోవడానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. శ్రీమతి ఉమా నెహ్రూ, పండిట్ కుంజ్రూ, ఆంథోనీవాదనను సమర్థిస్తూ, తేలికగా అందరికీ అర్థమయ్యే హిందీని ప్రభుత్వం వ్యవహార సరళిలో ఉపయోగించాలని కోరారు.

ఈ చర్చకు సమాధానం ఇస్తూ సాంకేతిక శబ్దాలు అంటూ తటస్థమైనప్పుడు అంతా మాట్లాడే భాషను వాడటం సాధ్యంకాదని, అదీగాక ఇతరభాషా శబ్దాలను గ్రహించడంవల్ల హిందీపటిష్టం కాగల సావకాశంవున్నదని శ్రీ గాడ్గిల్ వివరించారు.

రాష్ట్రశాసన సభల ఎన్నికల విషయమైన ప్రభుత్వం అభ్యర్థించిన గ్రాంటులకు ఫ్రాంక్ ఆంథోనీ ఒక రూపాయి కోత తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఎలక్టోరల్ ఫారంలలో వాడిన భాషనుబట్టి చూస్తే మతోన్మాదం గోచరమౌతున్నదన్నారు. డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు, గౌరవ సభ్యుడు అట్లా మాట్లాడటం అనుచితమని, ముఖ్యంగా మతప్రసక్తి ఇచ్చట అనవసరమని, ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఈసభ్యునకు ఏదో ఒక సాకు వెదుకోవడం పనిగావున్నట్లు కన్పిస్తున్నదని మండలించారు. శ్రీ జస్వంత్ రాయ్ కపూర్, ఫ్రాంక్ ఆంథోనీవాదనను ఖండించారు.

ఎలక్టోరల్ ఫారంలను అచ్చు కొట్టించడంలో చాల ధనం అనవసరంగా వ్యయమైపోయిందని, అయినా ఈఫారము లేమీ అంతి బాగుండలేదని హుస్సేన్ ఇమాం అన్నారు. శ్రీ కృష్ణస్వామి భారతి ఆయన్ను సమర్థించారు. శ్రీ సిద్ధా బొంబాయి రాష్ట్రంలో ఓటర్ల జాబితా విషయంలో తోచిన అవకతవకలను గూర్చి మాట్లాడారు. ఎన్నికల జాబితాలను చూచి, సంస్కరణలను సూచించే సావకాశం ప్రజలకు కల్గించాలని శ్రీ అరుణచంద్ర గుహ పాదించారు. అట్లే లు, స్టాలిన్‌లు ఏమన్నా, యుద్ధం తప్పనిసరిగా వచ్చేటట్లు కన్పిస్తున్నది కాబట్టి త్వరలోనే ఎన్నికలు జరపవలసిన అవసరాన్ని గూర్చి శ్రీ రుద్రప్ప హెచ్చరించారు. స్త్రీల ఫేర్లను నమోదు చేసే విషయంలో పట్టుదల వదలడం యోగ్యం అని డా॥ శ్యామప్రసాద్ చేసిన సూచనను శ్రీమతి రేణుకా దేవి విమర్శించింది. ఏవిధంగానైనా సరే స్త్రీలు ఓటర్లంకుట యోగ్యమయ్యేటట్లు చూడాలని శ్రీమతి ఉమా నెహ్రూ, శ్రీమతి కమలా చౌదరీలు అర్థించారు.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ చర్చలకు సమాధానం ఇస్తూ, ఫ్రాంక్ ఆంథోనీ హిందీనిగూర్చి చేసిన విమర్శను తీవ్రంగా ఖండించారు. స్త్రీలకు ఓటర్లుగా చేర్పడంలో వచ్చిన ఇబ్బందుల విషయమై ఎత్తుకొని, ఓటు చేయడానికి వచ్చినప్పుడు వీరు ఘనానా వారని గుర్తించడానికి వీలుగా కొన్ని కట్టుదిట్టాలు చేయవలసిన అవసరం వున్నదని, వాటిని ఇబ్బందులుగా భావించరాదని విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా ప్రతి స్త్రీగూడ ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేటట్లు చూడటం జరుగుతుందని హామీ ఇస్తూ, ఆమె ఘనానా అని గుర్తుపట్టే సావకాశం వుండితీరాలని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో నెప్పవలసిందిగా చర్చాసమయంలో కొందరు కోరారు. పార్లమెంటును ప్రారంభిస్తూ ఎన్నికలు 1951 నవంబరు - డిశెంబర్లలో జరుగుతాయని రాష్ట్రపతి స్పష్టంగా నెప్పివున్నారని, ఆస్థితిలో ఇప్పుడు మార్పేమీ లేదని శ్రీ గాడ్గిల్ ఉద్ఘాటించారు. ఆంథోనీకోత తీర్మానాన్ని అనంతరం ఓటుకు పెట్టారు. అది వీగిపోయింది. డిమాండు మంజూరు అయింది.

ఆ తరువాత వ్యవసాయ శాఖ తరఫున శ్రీ కె. ఎం. మున్షీ 75 వేల రూపాయల డిమాండును ప్రతిపాదించారు. పంచదార పరిశీలన సంఘాన్ని నియమించడంవల్ల అయిన ఖర్చులను తట్టుకోడానికి ఈ మొత్తాన్ని మంజూరు చేయవలసిందని ఆయన పార్లమెంటును కోరారు. దీనితో పంచదార విధానాన్ని గురించిన చర్చ ప్రారంభమైంది. ఖండసరి పంచదార ధరలను నిర్ణయించడంలో ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని శ్రీయుతులు సతీష్ చంద్ర, హెచ్. వి. ఘాలేలు విమర్శించారు. ఈఫార ఉత్పత్తి ఖర్చులకన్నా తక్కువగా వున్నదని, అందువల్ల వ్యాపారస్థులు దెబ్బతింటున్నారని వారు వాదించారు. పంచదార ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి వీలుగా వున్నట్లు ప్రభుత్వ విధానం కన్పించడంలేదని శ్రీ ఝుంఝుంవాలా, శ్రీ జస్వంత్ రాయ్ కపూర్లు భావించారు.

శ్రీ కె. ఎం. మున్షీ ఈ విమర్శలకు ప్రత్యుత్తరం ఇస్తూ పంచదార పరిశ్రమను క్రమబద్ధం చేయడం యిప్పుడు సాధ్యంకాదని అన్నారు. పోతే యిక ఇప్పుడు మిల్లులను వున్న చోటునుంచి ఇంకో చోటుకు మార్చడం ఒక్కటే సవ్యమైన మార్గంగా గోచరించినా, అందుకుతూగి ముందుకు వచ్చేవారు కన్పించడం లేదని ఆయన వెల్లడిచేశారు. ముఖ్యంగా పశ్చిమ యు. పి. లోని పంచదార మిల్లుల యజమానులు ఏదో ఒక విధంగా తేల్చుకుంటేనే గాని యీసమస్యపరిష్కారం కాదని, ప్రభుత్వం సూచించిన ప్రతి పద్ధతికి వారు యెదురు తిరుగుతూ నేవున్నారని, ఇక యీ విషయంలో ప్రభుత్వం చేయగల్గింది యేమీలేదని ఆయన వివరించారు.

పశ్చిమ యు. పి. లోని పెట్టుబడిదార్లు మిల్లులకు పెరుకుదోరకకుండా ఎన్ని అభ్యంతరాలు కల్పించాలో అన్ని అభ్యంతరాలు కల్పిస్తున్నారని, ముఖ్యంగా చెల్లం ఉత్పత్తి యిందుకు మార్గంగా వారికితోచిందని మున్షీ వివరించారు. ఈవిషయాన్ని బాగా ఆలోచించిన అనంతరమే ప్రభుత్వం చెల్లం, ఖండసరిధరలను గూడా కంట్రోలు చేసిందని, ఈ విధానంవల్ల కొంత మేలు చేకూరిందని ఆయన అన్నారు.

బర్మా బియ్యం

20 తేది 2287 టన్నుల బర్మాబియ్యము మదరాసు రేవులలో దిగినవి.

రాజమండ్రి ఎలక్ట్రిసిటీ

రాజమండ్రి ఎలక్ట్రిసిటీ కంపెనీ ప్రభుత్వమువారు వశపరచుకొను గడువు 15-2-51 నుండి ఏప్రిల్ 2 వరకు పెంచబడెను.

వ్యవసాయమునకు ఉపయోగింపబడు ట్రాక్టరులు, వాటి భాగాలపై అమ్మకంపన్ను ప్రభుత్వంవారు మినహాయించిరి.

హైకోర్టు సెలవులు

క్రిస్టమసు సెలవులకుగాను హైకోర్టు డిసెంబరు 17 నుండి 31 వరకు మూయబడును.

జనాభా లెక్కల సెలవులు

ఫిబ్రవరి 28 మార్చి 1 తేదిలందు జనాభా లెక్కలకుగాను మదరాసు రాష్ట్రంలో పాఠశాలలన్నియు మూసివేయబడును.

మన్నాడీలో అప్పుచేస్త్రీ కీధి యందు కార్పొరేషను ప్రసూతి చికిత్సాలయమును మేయరు రామనాథన్ చెట్టిగారు 28 తేదీ సా. 4-30 గం. తెరిచెదరు.

నేపాల్ శాంతిభద్రతల రక్షణలో ఉత్తరప్రదేశ్ పోలీసుబలాల సహాయం

అశాంతికి కారకులైన ప్రముఖుల నిర్బంధం

లక్నో, ఫిబ్రవరి 21: నేపాలులో ఒక వర్గమువారు నేపాలీకాంగ్రెసు తిరుగుబాటుదార్లతో చేరి, వారినుండి కేటాయించి ఇప్పుడు ఘాతుకములు చేయుచున్నారు. వీరిని అణచివేయుటకుగాను ఉత్తరప్రదేశ్ సాయుధ పోలీసులును, నేపాలు ప్రభుత్వ సైనికులును నిన్న సమష్టిగా యుద్ధచర్యలు సాగించిరి. ఈ వర్గనాయకులును, అతని అనుచరులు కొందరును కట్టడీలోనికి తీసికొనబడిరని, కొంతమంది మరణించిరని, కొంతమంది గాయపడిరని, భారత పోలీసులలోగాని, నేపాల్ ప్రభుత్వ సైనికులలోగాని యెవ్వరు గాయపడలేదని ప్రభుత్వ ప్రతినిధి యొకడు నేడిచ్చట చెప్పెను.

ఇదివరకు తిరుగుబాటు చేసినవారిలోనొక వర్గము నిరంతరముగా కిరాత కృత్యములు చేయుచుండుటచేత నేపాలు ప్రభుత్వమునకు లోబడ భారతప్రభుత్వమువారు నిశ్చయించిరని ప్రభుత్వ ప్రతినిధి చెప్పెను.

నేపాలులో ఆస్తిపాస్తులు కలిగి, అచ్చట వర్తకము చేయుచున్న ఉత్తరప్రదేశ్ పౌరులను ఈదుండగులు నానాహింసలు పెట్టుచున్నారనిగూడ వార్తలు వచ్చినవి.

గొరఖ్‌పూరుజిల్లా ప్రక్కనున్న నేపాలీ భూభాగములో భారత పోలీసులును నేపాలు ప్రభుత్వ సైనికులును కలసి యుద్ధప్రక్రియలు ప్రారంభించి కొన్ని గంటలలోపుగా దుండగులముఠా ఎక్కువ రక్తపాతము లేకుండా విచ్ఛిన్నము గావింపబడినది.

ఉత్తరప్రదేశ్ సరిహద్దుకు కొద్దిమైళ్ళ దూరముననున్న ఒక గ్రామముపై ఆయుధపాణులగు 150 మంది దాడిచేయుచున్నారని ప్రభుత్వమునకు వర్తమానమువచ్చినదట. నేపాలు సరిహద్దుననున్న భారత భూభాగప్రజలు ఈ వార్తలువిని భయభ్రాంతులైరి. భారత ప్రభుత్వమువారు, నేపాలుప్రభుత్వమువారు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమువారు యీ విషయమై విచారించిరి. నేపాలులో శాంతిభద్రతలను నెలకొల్పుటకు కావలసిన సహాయము చేయు భారతప్రభుత్వమువారు నిశ్చయించిరి.

దుండగుల ముఠాలు రెండు, కటిఛేరవా ప్రాంతములోను, రెండవది తూటిబారి ప్రాంతములోను ఘోరకార్యములు చేయుటవల్ల సరిహద్దున పూర్తిగా అరాజకము ప్రబలెనని, మామూలు ఆర్థికజీవితము సంపూర్ణముగా విచ్ఛిన్నమయ్యెనని ప్రభుత్వప్రతినిధి చెప్పెను. ఈ ముఠాలు చేయుచుండిన హత్యలు, బందిపోట్లు ప్రజలకు ముఖ్యముగా వర్తకులకు మహాభయ కారణమయ్యెను. నేపాలు సరిహద్దుననున్న ఉత్తరప్రదేశ్ ప్రజలు యీ వ్యాపారముపై ఆధారపడుచుండిరి. ఈ వ్యాపారము ఆగిపోయినది. రవాణాయగు సరుకులపైనను, ఆహారధాన్యములపైనను ఈ ముఠాలు యిప్పుడు పచ్చినట్లు పన్నులు విధించుచుండిరి. భారత పౌరులకు చెందిన సరుకులను వీరు వశపరుచుకొనిరని ప్రభుత్వ ప్రతినిధి చెప్పెను. నేపాలీ ప్రభుత్వము నేపాలీకాంగ్రెసు ఒప్పందము చేసికొని, ప్రజాప్రతినిధులతో కూడిన తాత్కాలిక ప్రభుత్వ మేర్పడిన తరువాత గూడ ఈ ముఠాలు హత్యలు, బందిపోట్లు మున్నగు కార్యములను చేయుచునే యుండిరి. ఈ దుర్మార్గములను అరికట్టకపోయినయెడల నేపాలులో ప్రజాప్రభుత్వ మేర్పడిన తరువాతగూడ ఆయుధపాణులగు దుండగులు అచ్చటచ్చట వుండి ఒక్క నేపాలుకు మాత్రమే గాక భారతదేశమునకు సైతము ఉపద్రవము కలిగించెదరను భయ మేర్పడెనని ప్రభుత్వప్రతినిధి చెప్పెను.

దుండగుల నాయకుని నిర్బంధము

పశ్చిమ నేపాలులో థైరవారంగమువందు తిరుగుబాటుదార్ల నాయకుడుగా నుండిన డా॥ కె. ఐ. సింగ్, 100 మందిపైగా అనుచరులతో కైదు చేయబడెనని నమ్మకముగా తెలియుచున్నది. భారత పోలీసులును, నేపాలీస్ సైనికులును యుద్ధ ప్రక్రియలు ప్రారంభించిన సమయమున డా॥ సింగ్ నేపాలో వేయుమందికి పైగా నుండిరి.

కాశ్మీర్ సమస్య: మండలిలో తీర్మానం

(1-వ పేజీ తరువాయి)

వ్యవహార సూత్రములను పొందుపరచినటువంటి భద్రతామండలి యొక్క 21-4-48—3-6-48—1950 మార్చితీర్మానములను, ఇండియా పాకిస్తానుల మధ్యవర్తిత్వం కొరకైన అయిక్యరాజ్య సమితి కమిటీయొక్క 13-8-48, 5-11-49 తేదీని తీర్మానములను యీ వ్యవహార సంబంధంగల ప్రభుత్వాలకు అధికార వర్గములకు జ్ఞాపకము చేయుచు;

అఖిల జమ్మూ కాశ్మీరు జాతీయ సమావేశతాలూకు ప్రధాన మండలిచే నిఘార్సు చేయబడిన రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచుటగాని, యావస్తు సంస్థానమునుయొక్క లేదా దానిలోని కొంత భాగముయొక్క భవిష్యత్స్వరూపమునుగాని సంబంధములను గాని నిర్ణయించుటకై సదరు రాజ్యాంగ పరిషత్తు జరిపెడి ఏ చర్యయైనను పైన వివరించిన వ్యవహార ధర్మసూత్రముల నుపసరించి ఆ సంస్థానవ్యవహార పరిష్కారము చేసినట్లు కాజాలదని వక్కాణించుచున్నాము.

అంతర్జాతీయ శాంతిభద్రతలను రక్షించటం భద్రతామండలి ప్రధాన కర్తవ్యం గనుక, ఈ వివాదపై ఇరుపక్షాలకు సామరస్యంగా సమాధానం కుదర్చడానికి సర్వశక్తులా మేము సహాయపడగోరుతున్నాము; అదీగాక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిదృష్ట్యా ఈ సమస్యను సత్వరమే పరిష్కరించడం అవశ్యకమనిగూడా మేము భావిస్తున్నాము. సర్ ఓవెన్ డిక్సన్ నివేదికను బట్టిచూస్తే ఇరుపక్షాలవారికి ముఖ్యంగా ఈ క్రింద జెప్పిన అంశాలమీద అభిప్రాయభేదాలు ఏర్పడివున్నట్లు అర్థం అవుతున్నది.

ఒకటి, జనవాక్యనిర్ధారణ జరిపేముందు సంస్థానంనుండి సైన్యాలను ఏక్రమంలో ఎంతవరకు తగ్గించాలి?

రెండు, జనవాక్యనిర్ధారణ నిష్పాక్షికంగా జరగ గలందులకై జమ్మూ కాశ్మీర్ సంస్థాన ప్రభుత్వంయొక్క అధికారాన్ని యెలా యెంతవరకు పరిమితం చెయ్యాలి; అన్న వి. కొబట్టి ఇప్పుడు. ఉభయ ప్రభుత్వాలతోను మళ్లీ సంప్రతింపులు ఆరంభించి ఈ అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికై సర్ ఓవెన్ డిక్సన్ ఉత్తరాధికారిగా ఐక్యరాజ్య సమితి తరఫున ప్రతినిధిని నియమించడానికి ఇందుమూలంగా నిర్ణయిస్తున్నాము.

ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఈ దిగువ జెప్పిన పనులు నెరవేర్చవలసి వుంటుంది. ఒకటి, సర్ ఓవెన్ డిక్సన్ నివేదికలో పైని కోపసంహరణకు చేయబడిన ప్రతిపాదనలను ఆధారంగా పెట్టుకొని జమ్మూ కాశ్మీర్ సంస్థానంనుంచి సైన్యాలను తొలగించటం; ఒకవేళ ఈ ప్రతిపాదనలకు కొద్దిపాటి సవరణ లేవైనా చేయడం అవసరమని అనుకునేటట్లయితే, ఆయన అట్లా చేయవచ్చును.

రెండు, ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణ కింద జనవాక్య నిర్ధారణ నిష్పాక్షికంగా జరపడం కోసం సవివరంగా పథకాలు తయారు చేసి, వాటిని ఉభయప్రభుత్వాలకు నివేదించి వారి ఆమోదం పొందటం.

ఐక్యరాజ్య సమితి ప్రతినిధి తన కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో యీ క్రింద జెప్పిన అంశాలను ప్రధానంగా దృష్టిలో వుంచుకోవాలి.

ఒకటి, సర్ ఓవెన్ డిక్సన్ నివేదికలో పేర్కొనబడిన విషయాలు,

రెండు, జనవాక్య నిర్ధారణ జరిపేటప్పుడు కాశ్మీర్‌లో శాంతి భద్రతలను కాపాడే నిమిత్తం, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలను సైనిక సహాయం పంపమని అడగవచ్చు; లేదా అందుకోసం స్థానికంగా సంస్థాన ప్రజలలోనుంచే సైన్యాలను కూర్చుకోవచ్చును.

మూడు, జనవాక్య నిర్ధారణ సంస్థాన విస్తృతంగా జరిపి, సంస్థానం ఏకమొత్తంగా ఎటు చేరిపోవాలో దాన్ని బట్టి నిర్ణయించడం జరుగుతుంది; కాని ఇండియా సరిహద్దులకుగానీ, పాకిస్తాన్ సరిహద్దులకుగానీ, అనుకొని వున్న ఏ ప్రాంతంలోనైనా ప్రజలు పోరుగున వున్న దేశానికే యెక్కువముంది అనుకూలంగా వోటుచేయడం జరిగి, సంస్థానం మొత్తంమీద వచ్చిన ఫలితం అందుకు వ్యతిరేకంగా వుంటే, ఆ ప్రాంతాలనుమాత్రం పొరుగుదేశంలో కలిపివేయవచ్చును; ఆర్థిక సైనిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఈ నిర్ణయం చేయవలసి వుంటుంది.

నాలుగు, సంస్థాన ప్రభుత్వంయొక్క పరిపాలనా విధానాన్ని సమితి ప్రతినిధి పైనుండి కనిపెడుతూ వుండాలి; ఈ కనిపెట్టటంలో, ఐక్యరాజ్యసమితి ప్రతినిధి అన్ని ప్రాంతాలవిషయా సమాన పర్యవేక్షణాధికారం తీసుకోవాలని లేదు; కొన్నిట్లో ఆయన ఎక్కువ అధికారం తీసుకోవలసి రావచ్చు; కొన్నిట తక్కువ అధికారమే సరిపోవచ్చు. ఇదంతా అవసరాన్ని బట్టి వుంటుంది.

సైనికోపసంహరణ కార్యక్రమంలోను జనవాక్య నిర్ధారణ కార్యక్రమంలోనువుభయ ప్రభుత్వాలూ ఐక్యరాజ్య సమితి ప్రతినిధికి సంపూర్ణంగా సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సమితి ప్రతినిధి జనవాక్య నిర్ధారణ జరపడానికి కార్యక్రమం అంతా పూర్తిగా తయారుచేసి భద్రతామండలికి ఆ విషయాన్ని నివేదించాలి. ఒకవేళ 8 నెలలలోగా అట్లా తయారుచేయడం సాధ్యపడనిపక్షంలో ఆ విషయమే ఆయన మండలికి తెలియజేసి వ్యవహారం ఎంతవరకు వచ్చిందో చెప్పి, భవిష్యత్కర్తవ్యాన్ని సూచించాలి. ఒకవేళ వుభయపక్షాలకు సంపూర్ణ సమాధానం తనవల్ల కుదిరే అవకాశం కనిపించడం లేదని సమితిప్రతినిధి నివేదించేపక్షంలో, అప్పుడువుభయపక్షాలూ అంతర్జాతీయన్యాయస్థానం నియమించే మధ్యవర్తిలేదా మధ్యవర్తుల తీర్పుకు బద్ధులైవుండాలి.

ఈ మధ్యవర్తిని లేదా మధ్యవర్తులను ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలతో సంప్రతించినమీదట నియమించడం జరుగుతుంది.

సంస్థానంలో యుద్ధవిరమణను పర్యవేక్షించడానికి సైనిక పరిశీలకులను నియమించడం జరిగింది; ఈ పరిశీలకులు తమ కర్తవ్యాన్ని యథాపూర్వంగా నిర్వర్తిస్తూ వుండాలి.

38 వ అక్షాంశరేఖ అతిక్రమణ సమస్య

అమెరికను ప్రభుత్వంతో బ్రిటిష్ సంప్రతింపు

లండను, ఫిబ్రవరి 21: నేడు బ్రిటిష్ పార్లమెంటులో కార్మిక పక్ష సభ్యులను ఛెన్నరు బ్రాక్వేగారు యీ క్రిందరీతిగా ప్రశ్నించిరి.

అమెరికను యుద్ధనౌకలు ఫిరంగులను కాల్చుచుండగా ఆతోడ్పాటుతో దక్షిణ కొరియాసేనలు 38 వ అక్షాంశరేఖకు 88 మైళ్లు ఉత్తరంగా ఉన్నటువంటి నోన్సాను వద్దదిగెను. అయిక్యరాజ్య సమితితో సంప్రతించకుండా 38 అక్షాంశరేఖను అతిక్రమించడం జరుగదని బ్రిటిష్ ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించియుండెను. కనుక యిప్పుడు 38 అక్షాంశరేఖను దాటి దక్షిణ కొరియాసేనలు జల్లినవి. గనుక యీ పరిస్థితిలో బ్రిటిష్ గవర్నమెంటు ఏమిచేయదలంచి యున్నది?

ఈ ప్రశ్నకు బ్రిటిష్ విదేశాంగ సహాయ కార్యదర్శియగు ఎన్నెస్టు బేవిన్‌గారు యిట్లు జవాబుచెప్పిరి. యుద్ధతంత్రాత్మకరము కొరకై అక్కడక్కడ కొలదిసేనలు 38 అక్షాంశరేఖను కొలదిగా దాటితే దాటవచ్చును. కాని, ఆ రేఖను బహుళంగా అతిక్రమించడం అనేది రాజకీయ వ్యవహార సమస్యయైయున్నది. అటువంటి సందర్భములో అయిక్యరాజ్య సమితితో సంప్రతించడమగును. ఫిబ్రవరి 12 తేదిని బ్రిటిష్ ప్రధాని అట్లీ చెప్పినవిధముగా 38 అక్షాంశరేఖకు సంబంధించిన వ్యవహార విషయములో అమెరికను ప్రభుత్వముతో బ్రిటిష్ ప్రభుత్వము సన్నిహితమైన సంప్రతింపులను జరుపుచునే యున్నది.

అమెరికా ధాన్యం: హెండర్సన్ అభ్యర్థన

(1 వ పేజీ తరువాయి)

ణించ గలరు" అని అమ

కాశ్మీర్ సమస్యను సత్వరమే పరిష్కరించవలసిన అగత్యం

తీర్మానాన్ని సమర్థిస్తూ భద్రతా మండలిలో బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధుల ప్రసంగాలు

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 21: "కాశ్మీరు సమస్య అంతిమ పరిష్కారం త్వరలోనే సాధ్యమని ఆశిస్తు"న్నట్లు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో ప్రసంగిస్తూ, బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ నేడు ప్రకటించారు.

కాశ్మీరు సమస్యపై భద్రతా మండలిలో చర్చ నిన్నటి రోజున ఘనః ప్రారంభమైనది. నేటి సమావేశం ప్రారంభం కాగానే సర్ గ్లాడ్విన్ ఇలా చెప్పారు:- "కాశ్మీరు సమస్య విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించే నిమిత్తం బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా తీర్మానం ప్రవేశపెట్టడానికి ఈ ఆశాభావమే కారణం. ఈ వివాద పరిష్కారానికి అవసరమైన ప్రధాన సిద్ధాంతాలపై ఉభయ పక్షాలకు అంగీకారం కుదరింది ఇక వివరాలపై అంగీకారం కుదరడమే తరువాయిగా ఉన్నది.

"వివాదాన్ని సత్వరమే పరిష్కరించడం వల్ల చేకూరే ప్రయోజనాలను, ఇదేవిధంగా కొనసాగించడంవల్ల సంభవించే అపాయాలను ఇండియా, పాకిస్తాన్‌లకేకాక ప్రపంచంలో మానవ స్వాతంత్ర్యాన్ని, ప్రజా స్వామ్యాన్ని కాంక్షించే అన్ని ఇతర దేశాలకు కూడా స్పష్టపరచాలి. అనాడు సత్వరమే కాశ్మీరుసమస్యను అంతిమంగా పరిష్కరించడం సాధ్యం కాగలదు.

"ఈ దృక్పథంతోనే బ్రిటిష్ ప్రభుత్వం ఈసమస్యను పరిశీలించడానికి ప్రానుకున్నది."

నేటి భద్రతామండలి సమావేశానికి ఫ్రెంచి ప్రతినిధి జీన్‌చార్ అధ్యక్షత వహించారు

సమావేశం ప్రారంభం కాగానే సభ్యుల శరవను కూర్చొని సమావేశంలో పాల్గొనవలసినదని పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌ను ఆహ్వానించడమైనది. పాకిస్తాన్ భద్రతామండలి సభ్యదేశం కాదు. శాశ్వత భారతప్రతినిధి శ్రీ బి. ఎన్. రావు భారతదేశం తరపున సమావేశంలో పాల్గొన్నారు.

బ్రిటన్ ప్రతినిధి ప్రసంగం

సర్ గ్వాడ్విన్ జెబ్ ఇలా చెప్పారు:— "కామన్వెల్తు సభ్యదేశాలైన ఇండియా, పాకిస్తాన్‌లమధ్య విభేదాలు తొలగిపోయి, అవి శాంతియుతంగా అభివృద్ధి చెందాలని బ్రిటన్ కోరుతున్నది. ఈ ఉభయదేశాలు స్వతంత్రం కావడం ద్వితీయ ప్రపంచయుద్ధ ఫలితాలలో మహా ప్రోత్సాహకరమైన విషయం ఇండియా, పాకిస్తాన్‌లకు ఒడంబడిక కుదిరేటట్లు చేయడానికి సమితి సభ్యదేశాలన్నీ తోడ్పడవలసిన అత్యావసరమున్నది."

"పరిస్థితి ఎంత నిరాశాజనకంగా ఉన్నప్పటికీ భద్రతామండలి తన కృషి సాగించవలసినదే."

సర్ ఓవెన్ డిక్సన్‌ను మధ్యవర్తిగా నియమించడానికి కారణమైన పరిస్థితులను వివరించి, సర్ గ్లాడ్విన్ ఇలా చెప్పారు:- "సర్ ఓవెన్ ఒక సమగ్రమైన నివేదిక తయారు చేసినందుకు మండలి తరపున ఆయనను నేను ప్రశంసిస్తున్నాను.

"కాశ్మీరు సమస్య పరిష్కరించు కొనవలసిన బాధ్యత ఇండియా, పాకిస్తాన్‌లకే విడిచిపెట్టి, తిరిగి యుద్ధం ప్రారంభం కాని పక్షంలో భద్రతా మండలి శోక్యం చేసుకొనకూడదని సర్ ఓవెన్ సూచించారు. ఆయన అభిప్రాయంతో బ్రిటిష్ ప్రభుత్వం ఏకీభవించలేదు

"తమ భవితవ్యాన్ని సంస్థాన ప్రజలే నిర్ణయించుకోవాలన్న విషయంపై ఇండియా, పాకిస్తాన్‌లకు అంగీకారం కుదిరింది. ఈ సిద్ధాంతాన్ని మండలికూడా ఆమోదించింది. దానిని ఆ చరణలోనికి తెచ్చే విషయంలోనే చిక్కులు కలుగుతున్నవి. ఈ సందర్భంలో కూడా చాల విషయాలపై అంగీకారం కుదిరింది ఉభయదేశాల నాయకులు ప్రదర్శించిన రాజనీతి, విచక్షణల ఫలితంగా 1948లో నియుక్తమైన సమితి కాశ్మీరు సంఘం యుద్ధం నిలుపు చేయగలిగింది. కాని, యుద్ధ విరమణ పరిష్కారం నిర్ణయించే నిమిత్తం సమితి పరిశీలకులను నియమించడం పై మాత్రం అంగీకారం కుదరలేదు

కాశ్మీరు సంఘం 1949 జనవరి 5 వ తేదిన చేసిన రెండవ తీర్మానం రీత్యా ప్లెబిసైట్ అధికారినియామకానికి, సమితి యాజమాన్యం కింద ప్లెబిసైట్ నిర్వహించడానికి అవకాశం కల్పించడమైనది. ఆసంఘం చేసిన రెండు తీర్మానాలను ఇండియా, పాకిస్తానులు ఆమోదించినవి.

కామన్వెల్తు సమావేశసమయంలో ఉభయ పక్షాల మధ్య ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిగినవి. ఆసంభాషణలలో కాశ్మీరుమీద పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు పరిశీలించడమైనది. బ్రిటన్ ఈవిషయంలో అమెరికాతో కూడా సంప్రతింపులు జరుపుతున్నది. సంప్రతింపుల ఫలితమే ఇప్పటి తీర్మానం.

కాశ్మీరుసమస్యపై భద్రతా మండలిలోని సభ్యులకు ప్రాతిపదికగా మాత్రమే ఈ తీర్మానం ప్రతిపాదించడమైనది.

కిందటి ఏడాది డిసెంబరు 14 వ తేదిని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతామండలికి ఒక లేఖ పంపారు. దానిలో కాశ్మీరు జాతీయమహాసభచేసిన తీర్మానం గురించిన ప్రస్తావన ఉన్నది. ఆతీర్మానం సమితి కాశ్మీరు సంఘ తీరానాలకు అనుగుణంగా జరిగిన ఒడంబడికలకు విరుద్ధం. కాశ్మీరు భవితవ్యం నిర్ణయించే నిమిత్తం సమితియాజమాన్యం క్రింద కాశ్మీరులప్లెబిసైట్ జరుగవలసి ఉన్నది.

కాశ్మీరు సంస్థాన ప్రభుత్వాధికారులు ఈవిషయంలో స్వతంత్రంగా చర్యలు తీసుకొన భద్రతామండలి అధికారాన్ని సమితి కల్పించడమే అవుతుంది. అందువల్ల లోగ ఇండియా, పాకిస్తానులకు జరిగిన ప్రతిపాదనలు సంతోషకరమైనవి. ఆ ఒప్పందాలు ఈ సమస్యను ఎల్లాగైనా పరిష్కరించే ఉపాయం కనిపెట్టగలని అమెరికా చాలా ప్రయత్నిస్తోంది," అని అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ పత్రికాప్రతినిధుల సమావేశంలో ఈవేళ ప్రకటించాడు.

కామన్వెల్తు రాజ్యాల కొలంబో పథకానికి తిమ స్వంతి పథకాలను అనుబంధించి యథాశక్తిగా తోడ్పడాలని కోరుతున్నామని ఎచిసన్ అన్నాడు.

కాని కెనడాలాగా ధనరూపంలో సహాయం చేయదలచిందీ లేనిదీ మాత్రం ఆయన చెప్పలేదు.

ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 21: "కాశ్మీర్ విషయమై ఇండియా పాకిస్తానులకు వచ్చిన వివాదం సత్వరమే పరిష్కారం అవడం అవశ్యకమని నేను భావిస్తున్నాను. జటిలమైన ఈ సమస్యను ఎల్లాగైనా పరిష్కరించే ఉపాయం కనిపెట్టగలని అమెరికా చాలా ప్రయత్నిస్తోంది," అని అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ పత్రికాప్రతినిధుల సమావేశంలో ఈవేళ ప్రకటించాడు.

కామన్వెల్తు రాజ్యాల కొలంబో పథకానికి తిమ స్వంతి పథకాలను అనుబంధించి యథాశక్తిగా తోడ్పడాలని కోరుతున్నామని ఎచిసన్ అన్నాడు.

కాని కెనడాలాగా ధనరూపంలో సహాయం చేయదలచిందీ లేనిదీ మాత్రం ఆయన చెప్పలేదు.

ఒడంబడికలకు భిన్నంగా కాశ్మీరు ఎట్టి చర్యలు జరుపదని భారత ప్రతినిధి హామీ ఇస్తారని ఆశిస్తున్నాను.

"సమితి యాజమాన్యంక్రింద కాకుండా మరొకవిధంగా, కాశ్మీరు భవితవ్యంపై సంస్థాన ప్రజల నిర్ణయం తెలుసుకొనడానికి జరిగే ప్రయత్నాలను సమితి గుర్తించదు.

"సంస్థానంలోని సైన్యాలను ఉపసంహరించే విషయంలో మాతీర్మానంలో నాలుగు ప్రతిపాదనలు చేయడమైనది. ప్లెబిసైట్ కాలంలో సంస్థానభద్రత రక్షించడానికి ఒక తటస్థదేశపు సైన్యాన్ని ఉపయోగించే మానవ ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైనదే.

"ఇతర విషయాలపై విభేదాలు కలిగినట్లయితే వాటిని అంతర్జాతీయ న్యాయస్థానం నియమించే మధ్యవర్తుల నిర్ణయానికి విడిచిపెట్టాలి. లోగడ కొన్ని విషయాలపై మధ్యవర్తి నిర్ణయం అంగీకరించడానికి ఇండియా నిరాకరించింది.

"ఇకముందు అయినా మధ్యవర్తి నిర్ణయానికి ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాలని బ్రిటన్ కోరుతున్నది."

అమెరికా ప్రతినిధి ప్రసంగం

అమెరికా ప్రతినిధి వార్న్ ఆస్టిన్ తరపున సమావేశంలో పాల్గొన్న ఎర్నెస్టుగ్రాస్ ఇలా చెప్పారు:

"ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన పరిష్కారమార్గం లభించని పక్షంలో యీ వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించడం సంభవం కాదు.

"కాశ్మీరు జాతీయ మహాసభ తలపెట్టిన ప్లెబిసైట్‌పై బ్రిటిష్ ప్రతినిధి చెప్పినదానితో అమెరికా ప్రభుత్వం సంపూర్ణంగా ఏకీభవిస్తున్నది. శాంతియుతమైన విధానాన్ననుసరించి ఈ వివాదాన్ని అంతిమంగా పరిష్కరించడం సాధ్యమని ఇండియా, పాకిస్తాన్‌లు కూడా విశ్వసిస్తున్నట్లు ఆ ఉభయదేశాల ప్రధాన మంత్రుల ప్రసంగాలవల్ల స్పష్టమౌతున్నది.

"ప్లెబిసైట్ జరపడానికి ప్రాతిపదికగా సంస్థానంలోని సైన్యాల ఉపసంహరణకు భద్రతామండలి తోడ్పడాలి.

"సర్ ఓవెన్ స్థానంలో సమితి ప్రతినిధులను విస్తృతాధికారాలతో కొందరిని నియమించడానికి ఈ తీర్మానం అవకాశం కల్పిస్తున్నది. సర్ ఓవెన్ సూచనల ననుసరించి సంస్థానంలోని సైన్యాల ఉపసంహరణ జరిగేటట్లు చూడడము, ప్లెబిసైట్ నిర్వహణకు ఉభయపక్షాల మధ్య ఒడంబడిక కుదర్చడము వారి కర్తవ్యం.

"ఈ తీర్మానాన్ని భద్రతామండలి వెంటనే పరిశీలించాలి."

గ్రాస్ ప్రసంగం ముగిసినతరువాత మండలి సమావేశాన్ని మార్చి 1 వ తేదివరకూ వాయిదా వేశారు.

ఆ తేదిని భారతప్రతినిధి శ్రీ బి. యన్. రావు మండలి అధ్యక్షత్వాన్ని స్వీకరించవలసివున్నది.

భద్రతామండలి నిబంధనల ననుసరించి, ఏ దేశానికి సంబంధించిన వ్యవహారంపైన నయినా చర్చలుజరుగుతున్నప్పుడు ఆ దేశపు ప్రతినిధి అధ్యక్షత్వంనుండి విరమించుకొనవలసి ఉన్నది. నేటి సమావేశానికి వాయిదా వేసేముందు "ఆ నిబంధనను పరిశీలించగోరుతున్నట్లు" శ్రీ బి. ఎన్. రావు చెప్పారు.

ఆయన అధ్యక్షత్వంనుండి విరమించుకొనే సందర్భంలో మార్చి నెలలో నెదర్లాండ్సు ప్రతినిధి శ్రీ. వాన్ బ్లాఫ్ మండలికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ఆదేశాలకై ప్రతినిధివర్గాల వారి నిరీక్షణ

లేక్‌సక్సెస్, ఫిబ్రవరి 21: బ్రిటన్, అమెరికాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానంపట్ల అవలంబించవలసిన వైఖరిపై తమ ప్రభుత్వాల ఆదేశాలకు ఇక్కడి ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు నిరీక్షిస్తున్నవి.

ఆతీర్మానం తనకు ఆశాభంగం కలిగించినట్లు పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ చెప్పారు.

భారతప్రభుత్వం తన అభిప్రాయాలు తెలియపరచడానికి చాలరోజులు పట్టవచ్చునని ఇండియా ప్రతినిధి వర్గంవారిలో ఒకరు చెప్పారు.

లండన్ వర్గాలవారి తీవ్రవిమర్శ

లండన్, ఫిబ్రవరి 22:

ఆంగ్లో-అమెరికన్ తీర్మానంలోని షరతులను ఇక్కడి బ్రిటిష్ అభ్యుదయికవర్గాలవారు, భారతీయులు అమెరికా తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒకవంక ఇండియాను లోప్పడే నిమిత్తం ఆహారధాన్యాలు పంపుతూ, మరొకవంక రాజకీయంగా దండయాత్ర ప్రారంభించినదని వారు చెబుతున్నారు. ప్రపంచదేశాల ఎదుట ఇండియాను అవమానపరచడానికే ఇట్టి ప్రతిపాదనలు చేసినట్లు కొన్నివర్గాలవారి అభిప్రాయం.

పాకిస్తాన్ కాశ్మీరులో దురాక్రమణచేసిన దన్న విషయాన్ని అమెరికా పరిగణించక పోవడాన్ని ఇక్కడి భారతీయ వర్గాలవారు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఈ ప్రతిపాదనలను ఇండియా అంగీకరించనందనే ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఆంధ్ర కాంగ్రెసువాదుల ఐకమత్యము

సంప్రదింపుల వైఫల్యం

విజయవాడ, ఫిబ్రవరి 21: ఆంధ్ర కాంగ్రెసువాదులలో ఐక్యతకై మంత్రివర్గపక్షమువారు, రంగాగారు జరుగుచున్న సంప్రతింపులు నిష్ప్రయోజనములైనట్లు ఇక్కడి రంగావర్గములద్వారా యు.ని.ఐ. విలేఖరికి తెలియవచ్చినది. (యు. పి. ఐ.)

మద్రాసు మంత్రివర్గ సన్నిహితవర్గముల వ్యాఖ్య

కెన్నెట్టుం, ఫిబ్రవరి 22: విజయవాడ నుంచి రాజీనామాభిప్రాయములు భగ్నమైనవనివచ్చిన వార్తకు ఇన్నాటి మంత్రివర్గ సన్నిహిత వర్గములవారు ఎట్టి ఆశ్చర్యమును ప్రకటించుట లేదు. ఒకవారము మూడు ఎగిరి మరువాడు బారెడు దిగజారెడి ప్రఖరి తిమకన్నదూ లేదనియు మద్రాసులో రాయబారములు సఫలమైనవని ప్రచారమొనర్చిన రంగావర్గం వారు విజయవాడవల్లి భగ్నమైనవని ప్రకటన చేయు ప్రహసనముకన్నా మద్రాసులోనే బాహాటముగా అటుల చెప్పుకొన్న బాగుండెడిది అనుచున్నారు. పూర్వం రాష్ట్ర కాంగ్రెసులో ఉన్నవారి ప్రఖరి ఇంతికన్న భిన్నంగా ఉండదని అనుకొనుచున్నారు.

రంగావర్గవాదం

మదరాసులో రంగాగారి అంతరంగికులు ఇటుల తెలుపుచున్నారు:-"రంగాగారు అధ్యక్షుపదవీ, కార్యదర్శి మాకే ఉండవలెనుచున్నారు. మాకు మెజారిటీ వచ్చును గనుక మాకే రెండూ అవసరము. ఉపాధ్యక్షుపదవి ఒకటి మంత్రివర్గపక్షమునకు ఒకటి ప్రకాశం పక్షమునకు ఇచ్చెదము. ఒక సంయుక్త కార్యదర్శి పదవి ప్రకాశంవర్గమునకు, ఒక సంయుక్త కార్యదర్శి పదవి మంత్రివర్గపక్షమునకు ఇచ్చెదము. మంత్రివర్గపక్షమునకు 7 సభ్యస్థానములు ఇచ్చెదము. మొత్తంతో మిగ్గిదివారికి, పదకొండు మాకూ కాగలవు. మాలో మూడు ప్రకాశం వర్గమునకు ఇచ్చెదము. ఇంతకన్న సబబైన రాజీ ఉండబోదు."

మంత్రివర్గపక్షవాదం

మంత్రివర్గ పక్షంవారి వాదమునుగూర్చి ఒక నాయకుడు ఇటుల చెప్పెను:

"అధ్యక్షులుగా ఫలానివారు ఉండవలెనని నిబంధనతో సబబైన పెద్దమనుష్యులెవ్వరూ రాజీ ప్రారంభించరు. మాకు మెజారిటీ వున్నది గనుక మేము ఎన్నడూ దానికి అంగీకరించము. ఇది చీరాలలో వారు ప్రారంభించిన ఔదార్య ఉద్యమమును కొనసాగించుటయే అనుచున్నారు. మిత్రులవలె కాగిలించుకొనుట కెన్నడూ సిద్ధమేనని రంగాగారు అనుచున్నారు. ఇట్టిది ధృతరాష్ట్రుని కౌగిలియే కాగలదు. ఇట్టి మిత్రుల కౌగిలినుండి మమ్ము భగవంతుడు రక్షించుగాక."

ప్రకాశం వర్గాలవారు ఇటుల తెలుపుతున్నారు: "మా సంప్రతింపులు, మా ఆమోదంలేనిదే ఎవ్వరూ ఏ రాజీ చేసుకున్నా మమ్ములను బాధించదు."

ఎ. కె. గోపాలన్ విడుదల: తిరిగి అరెస్టు

హైకోర్టు తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 22: "ప్రివెంటివు నిర్బంధచట్టము వ్యక్తుల స్వాతంత్ర్యము కాపాడుటకే ఉద్దేశింపబడినది. అందు నిర్బంధానికి గరిష్టకాలప్రమాణం 1 సం॥ నిర్ణయింపబడినందున, నిర్బంధపుటుత్తరువునందు నిర్బంధకాలం నిర్ణయించ నవసరం లేదను వాదం సరికాదు. కనుక గోపాలన్ గారి నిర్బంధం కొనసాగించుటకు మదరాసు ప్రభుత్వంవారు చేసిన ఉత్తరువు రాజ్యాంగవిధానం 226, క్రిమినలు ప్రాసీజరుకోడు 491 ప్రకారం క్రమవిరుద్ధం. కనుక విడుదల చేయుచున్నాము." అని న్యా॥ పి. సత్యనారాయణరావు, న్యా॥ చి. రాఘవరావుగార్లు నేడు గోపాలను దాఖలుచేసిన హెబియసు కార్పసు అర్జీ నంగీకరించుచు విడుదల చేసిరి.

కాని కోర్టు వెలుపలకు రాగానే, ప్రాకారంలోపలనే పోలీసులు ఆతనిని తిరిగి అరెస్టు చేసి, పోలీసువానులో తీసుకపోయిరి.

న్యాయమూర్తులు విడుదల విషయమై ఏకీభవించుచు వేరు వేరు తీర్పులు యిచ్చిరి.

తీర్పు చెప్పేముందు అడ్వకేటు జనరలు ప్రభుత్వం వద్ద నుండి ఒక టైపులేఖ తెచ్చి, కేంద్రపార్లమెంటులో క్రొత్తగ ఆమోదింపబడిన చట్టమునకు అధ్యక్షుని అనుమతి రానున్నది కావున, తీర్పువాయిదా వేయమని కోరిరి. క్రొత్త చట్టం గూర్చి అధికారపూర్వకమయిన భోగట్టా లేదు కనుక తీర్పు వాయిదా వేయవలసిన అవసరం లేదని కోర్టువారు తెలిపిరి.

తెనాలిలో కళాశాలకు విరాళం

తెనాలి, ఫిబ్రవరి 18: తెనాలిలో స్థాపింపనున్న కళాశాలకు స్థానిక రైతు ప్రముఖులు మునిసిపల్ కవున్సిలరు నగు శ్రీ కోగంటి తాతయ్య చౌదరిగారు రు. 1000/-లు విరాళముగా నొసంగిరి.

బద్వేలులో పాలకొండ అచ్చిరెడ్డిగారి మరణము

సిద్దవటం, ఫిబ్రవరి 16: కడపజిల్లాప్రముఖ కాంగ్రెసువారి పాలకొలను అచ్చిరెడ్డిగారు (రాజాసాహెబు పేట వాస్తవ్యులు) నిన్న బద్వేలులో తమ కుమారుడు పి. బాలిరెడ్డిగారి యింటికివచ్చి నాటలాడుచూ, హఠాత్తుగా మరణించిరి. లోగడ వీరు అనేక సంవత్సరములు జిల్లాబోర్డు సభ్యులుగా నుండిరి.

కొరియా మధ్యరంగంలో 10 మైళ్లు సమితి సేనల ముందంజ

టోకియో, ఫిబ్రవరి 22: మధ్య కొరియాలో సమితి తోలూకు సేనలు కొత్త దండయాత్రను ప్రారంభించి, మొదటి 24 గంటలలోనూ 10 మైళ్లుముందుకు ప్రగోగమించినట్లు యుద్ధము మొదటనుంచి వచ్చిన వార్తల వల్ల వ్యక్తం అవుతున్నది.

ఈ దండయాత్రలో 5 దేశాల సైన్యాలు పాల్గొంటున్నాయి. ఇండియా తోలూకు ఆయ్యిలెన్సు దళంగూడా ఈ సైన్యాలతో పాటున్నది. కొరియా యుద్ధంలో ఇప్పుడు ప్రారంభమైన ఈ దండయాత్ర చాలా ముఖ్యమైనదని అమెరికన్ 9 వ కోరు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

సేవూల్‌కు తూర్పుగావున్న యాంగ్ స్యాంగ్ వద్ద ఈ దండయాత్రను ప్రారంభించి బ్రిటన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండు, దక్షిణ కొరియా, అమెరికా బలాలు వాన్జూకు తూర్పుగా వున్న ప్రాంతాన్ని చేరుకున్నాయి. ఇది నిన్నటి సంగతి.

ఈ సైన్యాలకు శత్రు ప్రతిఘటన అంతిగా వున్నట్లు కనిపించదు. చెదురుగా ఎక్కడన్నా ప్రతిఘటన కన్పిస్తే ఈ సైన్యాలు దాన్ని అచ్చటనే అణచివేశాయి. ఈ విధంగా దండయాత్ర ప్రారంభమైన మొదటి 24 గంటల లోను వీరు 2100 మంది కమ్యూనిస్టులను నష్టపరచినట్లు వార్తలు వచ్చాయి.

ఈ సైన్యాలకు దక్షిణ పార్శ్వంలో బ్రిటిష్ సైన్యాలు హోయాంగ్ సాంగ్‌కు ఆగ్నేయంగా వాట్లు మైళ్లు ముందునకు నడిచాయి. దక్షిణ కొరియన్‌లు బాగా విజృంభించారు. ఒక్కమ్మడిని వీరు హూటాహూటి 8 మైళ్లు ముందుకు నడిచి వాన్‌జూకు ఈశాన్యంగా 12 మైళ్ళ దూరంలో వున్న ఒక ప్రదేశాన్ని చేరుకున్నారు.

సైన్యాసేనలు యీ మధ్య ప్రారంభించిన దండయాత్ర ఫలితంగా సమితి రక్షణశ్రేణిలో పడినసరుంటిని పూడ్చడానికే యీదండయాత్ర యిప్పుడు ప్రారంభమైనదని పరిశీలకులు భావిస్తున్నారు. పోతే కేంద్రరంగ వామపార్శ్వంలో గూడా సమితిసేనలు ముందుకు నడుస్తున్నాయి. ఇచ్చట పనిచేస్తున్న కామన్‌వెల్తు సైన్యాలు ఇవ్వాళ తిరిగి ఉత్తరాభిముఖ ప్రగోగమనాన్ని ప్రారంభించాయి. శత్రు ప్రతిఘటన ఇచ్చట గూడా అంతగా లేదు.

సేవూల్ ప్రాంతంలో సమితి గస్తీ దళాలు నగరానికి తూర్పుగా 8 మైళ్ళ వరకు పోయి వచ్చాయి. సమితి విమానాలు పశ్చిమ తీరంలోని కమ్యూనిస్టు స్థావరాలమీద దాడిచేసి ఆశేషనష్టాన్ని కల్గచేశాయి.

రైల్వే ఛార్జీల హెచ్చింపు

(1-వ పేజీ తరువాయి)

ఆదాయం (చార్జీల పెంపుదల లెక్కకట్టకుండా) 260.40 కోట్లు అంటే వర్తమాన సంవత్సరం రివైజ్డు అంచనాల మొత్తం కంటె 8 కోట్ల రూ. లు తక్కువ. నిర్వహణ వ్యయం 186.75 కోట్ల రూ. లు. వర్తమాన సంవత్సరం అంచనాకంటె 6.44 కోట్ల రూ. లు ఎక్కువ.

రైల్వే మంత్రి ప్రసంగం లోని ముఖ్య అంశాలు:

ఈయేడు జరిగిన 4 రైల్వే ప్రమాదాలలోను, మూడు విద్రోహులవల్ల జరిగినవేనని, పట్టాలు తొలగించుటవల్ల యివి సంభవించినవని స్పష్టంగా తేలింది. తగిన చర్యలు తీసుకొనుటవల్ల, రైల్వే ప్రమాదాలను గురించి ప్రజలలో యేర్పడినభయం, యిదివరకుకంటె యిప్పుడు చాలా తగ్గినది"

"వచ్చే ఆర్థిక సంవత్సరంలో చిత్తరంజన్ రైల్వే ఇంజన్ నిర్మాణ కర్మాగారం, 36 రైలు ఇంజన్లను తయారు చేయవచ్చును."

"ప్రస్తుతం రైల్వేల చీఫ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న సి. సి. భాక్లె ఏప్రిల్ 1 నుంచి ఉద్యోగం విరమించుకొంటున్నారు. వారి విరమణతో యీ ఉద్యోగం గూడా రద్దు చేయబడును. "రైల్వే బోర్డుగూడా ముగ్గురు సభ్యులతోను, ఒక ఫైనాన్షియల్ కమిషనర్‌తో పునర్నిర్మింప బడుతుంది."

"క్రితం సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదిస్తూ నేను ప్రసంగం చేసినప్పటికీ, యిప్పటికీ, భారత రైల్వేలలో యెంతో అభివృద్ధి కన్పించింది. ఇకముందు గూడా అభివృద్ధికరంగా పనిచేయ గలవు."

ప్రయాణపు చార్జీల హెచ్చింపును సమర్థించుకొంటూ ప్రసంగించే సందర్భంలో, వస్తురవాణా రేట్లను పెంచుట అనుచితమని అయ్యంగారు అన్నారు.

రైల్వేల వర్గీకరణ

"భారత రైల్వేలను ఆరు ప్రాంతీయ రైల్వేలుగా వర్గీకరించవలెనని నిర్ణయింపబడినది. రైల్వేబోర్డు ఉపసంఘం తయారుచేసిన యీ ప్లాను గురించి రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలను, వాణిజ్యసంస్థలను, రైల్వేకార్మిక ఫెడరేషన్లను, యీ విషయంలో శ్రద్ధాసక్తులుకల తదితర సంస్థలను సంప్రదించాము. వారంతా, మొత్తంమీద యిందుకు అనుకూల్యం వెల్లడిస్తూ, కొన్ని సవరణలుగూడా సూచించారు; వీలైనంతవరకూ ఇప్పుడున్న ఫక్కీని అనగా, జిల్లా ఫక్కీనిగాని డివిజనల్ ఫక్కీనిగాని ఆధారంగా గైకొని, రైల్వేల నిర్వహణ ఒకుదుడుకుల పాలుగాకుండా, సిబ్బంది బదిలీలుగూడా వీలైనంత తక్కువగా ఉండేటట్లు చూస్తూ, యీ వర్గీకరణ అమలు జరుపబడును. కేంద్ర అడ్వయిజరీ సంఘం ఏకగ్రీవానుమతిపై, ముందుగా, వచ్చే సంవత్సరం, యం. యస్. యం, యస్. ఐ, మైసూర్ రైల్వేలను కలిపి దక్షిణప్రాంత రైల్వేను ఏర్పాటుచేస్తూ, ఈవర్గీకరణ కార్యక్రమాన్ని ఉపక్రమించదలచాము. ఈ మూడు రైల్వేలు, ప్రస్తుతం జిల్లా ఫక్కీగా యేర్పాటై వున్నది. ఈ ఫక్కీని మార్చాలనే సంకల్పమేమీ లేదు. ఈ మూడు రైల్వేల నిడివి, ట్రాఫిక్‌ను మనసునందుంచుకొని, ఈ ప్రాంతేతరము, మూడు నిర్వహణ ప్రాంతాలుగా విభజించడం జరుగును. మద్రాసు ప్రధాన కార్యాలయంగా, యీ మూడింటి బ్రాడ్ గేజి సెక్షన్లను కలిపి, కేంద్రప్రాంతంగా యేర్పాటుచేస్తూ, యీ మూడు నిర్వహణ కేంద్రాలు నెలకొల్పబడును. ఉత్తర దక్షిణ ప్రాంతాల సంక్లిష్టంగాఉన్న మీటర్ గేజి సెక్షన్లు; తతిమ్మా రెండు ప్రాంతాలుగా ఉండును. ఈ రెండు ప్రాంతాల దక్షిణప్రాంత ప్రధాన కార్యాలయము తిరుచిరపల్లిలో యేర్పాటు చేయబడును. ఉత్తరప్రాంత ప్రధాన కార్యాలయం ప్రస్తుతానికి హుబ్లీలో నెలకొల్పబడును. తెమ్మిదిమీద యిది సైమారులో నెలకొల్పబడును.

ప్రతిప్రాంతపు ప్రధానకార్యాలయంలోను ముగ్గురు డిప్యూటీ అధికారులు ఉంటారు. వీరు, నిర్వహణ, మెకానికల్ ఇంజనీరింగు, సివిల్ ఇంజనీరింగ్ శాఖలపై అధ్యక్షత వహిస్తూ, వీటన్నింటికి కేంద్రమైన దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయాధిపతికి విడివిడిగా బాధ్యతవహింపనెరుగు. ఈ ప్లానువల్ల, రైల్వేల పరిపాలనా నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల కంట్రోలు, వస్తు సాధనలలో పనిసామర్థ్యము, తదితర యేర్పాట్లు అభివృద్ధి చెందుటేగాక, రైల్వేల నిర్వహణ సామర్థ్యము, పొదుపరితనము పెంపొందును.

ప్రయాణీకుల సౌకర్యాలు

"రైళ్ళలో జనసమ్మర్దం తగ్గించుటకూ ప్రయాణీకులకు అదనపుసౌకర్యాలను కల్పించుటకు అనేక చర్యలు గైకొనబడెను. ఇప్పుడున్న సర్వీసులను విస్తృతంచేస్తూ ప్రవేశపెట్టిన 41 రైలుబండ్లుసహా మొత్తం 126 రైలు బండ్లు ప్రవేశపెట్టబడినవి. దగ్గర దూరాలకు వెళ్ళే ప్రయాణీకులకొరకు 55 రైళ్ళు వేయబడెను. కేవలం మూడవతరగతి ప్రయాణీకులకు గాను యేర్పాటుచేయబడిన జనతాఎక్స్‌ప్రెస్ బండ్లసంఖ్య 18 వరకూ పెంచబడెను. మరికొన్ని రైలుపెట్టెలకొరకు యీ దేశంలోనూ, విదేశాలలోనూ కూడా ఆర్డరివ్వబడెను. రైలుపెట్టెలలోనూ, స్టేషన్‌లలోను ఆరోగ్య పరిస్థితులను అభివృద్ధిచేయుటకు ప్రత్యేకచర్యలు గైకొనబడెను. అయితే ప్రజాసహకారం లభించనందున ఫలితములు అట్టేసంతృప్తికరంగా లేవు. ప్రయాణీకులకు మంచినీటిసప్లయి బాగా అభివృద్ధిచేయబడినది. 100 స్టేషన్‌లలో విశ్రాంతిగదులలో విద్యుత్ పంకాలు అమర్చబడినవి. అయితే, నాకునచ్చేటన్ని సౌకర్యములు సమకూర్చగలిగామని చెప్పలేను. కాని 8 కోట్ల రూ. స్వల్ప మొత్తంలో, యీ సమస్యాపరిష్కారానికి సమర్థతతో కృషిచేయగలుగుతున్నామనిమాత్రం చెప్పగలను. అన్నిరైల్వేలలో ప్రయాణీకులకు సౌకర్యాలను ఒకరకంగా మంచి ప్రమాణంలో కల్పించేటంతవరకూ, సాధ్యమైనా బడ్జెట్‌లో, యిందు నిమిత్తం 8 కోట్ల రూ. లు ప్రత్యేకించబడును.

రైల్వే కార్మికులకు సదుపాయాలు

రైల్వే పనివారల స్థితిగతులను బాగు పరచుట ప్రభుత్వం తన విధిగా పెట్టుకొన్నది. కేంద్ర వేతన నిర్ణయ సంఘ శిఫార్సులు, తక్కువవేతనం, పుచ్చుకొనేవారుసహా అన్ని తరగతుల రైల్వే పనివారలకు అనువర్తింప చేయబడినది. వేతన సంఘ శిఫార్సులలోని కొన్ని అసందర్భములను, రైల్వే కార్మిక, నిర్వాహక ప్రతినిధుల సంయుక్త సంఘ పరిశీలననుగుణంగా, సవరింప బడినవి. ఇందుకు అదనంగా సాలీనా 2 కోట్ల రూ. ల వ్యయం తగిలింది. ఆర్థికంగా యిబ్బందులున్నప్పటికీ, పనివారలకు, గృహ వసతి, వైద్య సహాయము, విద్య, మొదలగు సౌకర్యములు కల్పింప బడుతున్నవి. కార్మికులకు యజమానులకు సంబంధములు చాలా ఆన్యోన్యంగానే ఉన్నవి. రైల్వే పనివారలలో అధిక సంఖ్యాకులు క్రమేణా తమ బాధ్యతలను గుర్తించుచున్నారు. పనివారల సామర్థ్యంలోగూడాఅభివృద్

టెండరు నోటీసు

కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి

కృష్ణా జిల్లా బోర్డుకు 1951-52 సంవత్సరమునకు (1) స్టేషనరీ సామాన్లు సప్లయిచేయుటకును (2) ఆఫీసు అచ్చుపనికి, టెండింగు పనులకును సీలు టెండర్లు జిల్లా బోర్డు ఆఫీసులో 5-3-1951 తేది సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

అందుకు సంబంధించిన వివరములు, స్టేషనరీ సామాను టెండరు ఫారము 1-కి రు 3/-లున్నూ, ప్రింటింగు టెండరు ఫారము 1-కి రు 3/-లున్నూ నెల్లించిన బోర్డు ఆఫీసులో సప్లయి చేయబడును.

(సం) కాకాని వెంకటరత్నం,
22-2-51. ప్రెసిడెంటు, డిస్ట్రిక్టు బోర్డు.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ద్రోణాచలములో రైల్వే శాకాహార ఫలహారశాలకు 1951-వ సం॥ మార్చి నుండి ఒక సంవత్సరమువరకు పాలు, పెరుగు సప్లయి చేయుటకు ముఖ్యముగా లోకల్ డీలర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ప్రతిరోజు సుమారు కావలసిన ప్రమాణము 12 మద్రాసు పళ్ల పాలు, 10 పళ్ల పెరుగు. ఇవి రిఫ్రమెంటు రూమువద్ద ఉచితముగా డెలివరీ చేయవలెను.

పాలకు, పెరుగుకు విడివిడిగా నిర్ణీత ఫారములో టెండర్లు దాఖలుచేయవలెను, టెండర్ల మీద "RR/2787/DNC/ పాలు/పెరుగు సప్లయికి టెండరు" అని సూపర్ స్క్రయిబ్ చేయవలెను. ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు 5/-లు. సదరు సొమ్ము మద్రాసు, పార్కు టౌనులోని యీ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియరుకు మణియార్డరు ద్వారా గాని ఖజానా గాని చెల్లించవలెను. టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు. పెరుగు సప్లయిచేసే కంట్రాక్టు, పాలు సప్లయి చేసే కంట్రాక్టరుకు విధిగా యివ్వవలసిన అవసరము లేదు.

పే-మాస్టర్ అండ్ కాషియరుకు సొమ్ము చేరివతరువాతే సప్లయికి సంబంధించిన నియమ నిబంధనలతోసహా టెండరు ఫారము, ప్రశ్నావళి, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు ఫారము, అగ్రిమెంటు ఫారము పంపబడును.

1951-వ సం॥ ఫిబ్రవరి 28-వ తేది సాయంత్రము 3 గంటల తరువాత టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండర్లు దినవారీ సంతకముదారు ఆఫీసులో 1951-వ సం॥ మార్చి 7-వ తేది సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును.

మద్రాసు, 19-2-51. } కే. ఎల్. క్రాఫర్డు, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

†
దేవుడు ప్రేమ స్వరూపి.
దేవుని కిష్టమైనది ప్రేమించుచున్నాడు. గాని తనకు విరోధమైనది ద్వేషించును. ప్రతి విరోధమైనది పాపమునుండి పుట్టినది ప్రతి పాపము దేవునికి విరోధము. పాపమును దూరముగా పెట్టవలెను. ద్రోసివేయవలెను. ద్వేషించవలెను. దేవుని కిష్టమైనది లేక అయిష్టమైనది తా నిచ్చిన ధర్మశాస్త్రములో మన్నది. (నిర్గమ 20 అధ్యాయము.)
The Roses, Kotagiri, Nilgiris.

ఘనసారచందిని
ఎరుపు, తెలుపు, నలుపు, తురుకుగల వ్రణ మనుమవ్యాధులను బండించును. పీపా రు 2-4/- అనుపానమునకు బందిని అత్తరు పీపా రు. 1/. పోస్టేజి ప్రత్యేకం. పి. శ. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

దళము తగ్గించబడినవి. 10 యేండ్లు గ్యారంటి. ప్రతి వాచీతో హెంపెకాలం ఉచితం.
అసలు ధర 18/8/-
కేవలం అలంకరణ 22/-
పాకెట్ వాచ్ 19/-
5 జాయర్ దళరం క్రోం 29/-
గోల్డ్ రేడియం 32/-
7 జాయర్ ఆఫీసర్ షేప్ 35/-
15 జాయర్ దళరం గోల్డ్ 47/-
డుపీరియర్ మెన్స్ వాచ్ షేప్ 52/-
ఫుల్ స్కాలర్ గోల్డ్ 38/-
క్రోం స్పెషల్ 22/-
గోల్డ్ రేడియం 25/-
POSTAGE & PACKING EXTRA
STANDARD WATCH CO.
P.O.BOX 288 CALCUTTA-1

గనోక్వెల్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసి, రాజమండ్రి.

గుంటూరులో 21 మంది చేనేత కార్మికుల అరెస్టు

టిక్కెట్టులేక రైలుప్రయాణము చేసిన పర్యవసానము

గుంటూరు, ఫిబ్రవరి 20: మంగళగిరినుండి ఇచ్చటకు వచ్చుచున్న రైలులో 21 మంది చేనేతకార్మికులకు టిక్కెట్లులేని కారణమున, తలా రు 5-7-0 జుల్మానా విధించి, అట్టిది చెల్లించనిపక్షమున ఒక నెల ఖైదుశిక్ష వేసిరి. ఇచ్చట సత్యాగ్రహములో పాల్గొన వచ్చుచున్న వీరు తమవద్ద జుల్మానాలు కట్టుటకు డబ్బులేదని తెలిపి, ఖైదులో నుండుటకే యిష్టపడిరి. వారిని స్థానిక సబ్‌జైలులో నుంచిరి. (స్వ. వి.)

సత్యాగ్రహుల సహాయార్థం విరాళాల వసూలు

గుంటూరు, ఫిబ్రవరి 18: గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసువారి ఆధ్వర్యమున గుంటూరుజిల్లా కలెక్టరుగారి ఆఫీసుముందు 15 వ తేదీన ప్రారంభమైన సత్యాగ్రహము నిన్నను, ఈ రోజు ఆఫీసుకు శలవు లైనప్పటికి సాగుచునే ఉన్నది. ఇది నాల్గవరోజు.

మొదటిరోజు (15-2-51) శ్రీ అక్కల కోటయ్యగారి నాయకత్వాన 25 మంది సత్యాగ్రహులున్నూ, రెండవరోజు రెండు దళములకు సంబంధించిన 50 మంది, శ్రీ కొండ్రు ఆదిశేషు (మంగళగిరి), జొన్నాదుల చలపతిరావు (రేపల్లె) నాయకత్వాన 3 వ రోజున 50 మంది, ఈ రోజుగూడ 50 మంది సత్యాగ్రహము సాగిస్తున్నారు.

యిప్పటికి సుమారు 1250 రూపాయిలు విరాళాలుగా వసూలుచేశారు. గుంటూరు పట్టణంలో 75 చేనేత కుటుంబములవారు ఈ సత్యాగ్రహుల భోజనమునకు ఏర్పాటులు చేస్తూ వీరికి సహకరిస్తున్నారు. వీరు కరపత్రముల ద్వారా తమ కోర్కెలను ప్రజానీకానికి తెలియజేయుచున్నారు.

వీరి కోర్కెలను గూర్చి జిల్లాకలెక్టరు శ్రీ అరుళ్‌దాసుగారు ఒక కరపత్రమును విడుదల చేశారు. అందులో 1951 జనవరి నెలలో 287 చేళ్ళనూలున్నూ, 1951 ఫిబ్రవరిలో 408 చేళ్లు పంపకము జరిగినట్లున్నూ, మగ్గమునకు 300 రూపాయిల మూల ధనమును యిచ్చుటనుగూర్చి ఆలోచన జరుగుచున్నదనియు తెలియజేశారు.

చేనేత కాంగ్రెసు సత్యాగ్రహ శిబిరము నుండి ఒక కరపత్రమును ప్రకటించిరి. అందులో కలెక్టరుగారు చెప్పిన విధముగా జనవరిలో 287 చేళ్లు, ఫిబ్రవరిలో 408 చేళ్ళనూలు పంపిణీ కాలేదని ప్రకటించారు.

శ్రీ గుర్రం మల్లయ్య ప్రకటన

అరండల్‌పేట సత్యాగ్రహ శిబిరంనుంచి గుర్రం మల్లయ్యగా రీ ప్రకటనచేశారు.

ఈనెల 15 నుంచి గుంటూరు కలెక్టరు ఆఫీసు యెదుట చేనేత కార్మికులు సత్యాగ్రహంచేస్తున్నారు. ఇవాళ శ్రీమతి ఇంజారపు ఈశ్వరమ్మ (తెనాలి) నాయకత్వాన ఒక మహిళల జట్టు కార్యం పూడివంక శేషయ్యగారు నాయకత్వాన మగవారి జట్టు సత్యాగ్రహం సాగించాయి.

చేనేత పారిశ్రామికుల కనీసకోర్కెలు సత్వరమే 2,000 చేళ్ల నూలును దిగుమతిచేసి మగ్గమునకు 20 పౌన్లు నూలు చొప్పున జిల్లాలోని అన్నిమగ్గాలకు సరఫరాచేయుట. నిరుద్యోగ భృత్యమును కుటుంబమునకు నెలకు ముప్పది రూపాయల చొ॥ ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు నెలలకు పంచుట. మగ్గమునకు 800/- రూపాయల చొ॥ పెట్టుబడిని సమకూర్చి చేనేత పారిశ్రామికుల నందరిని చేనేత సహకార సంఘాలలో చేర్చుటకు తోడ్పడుట.

చేనేతమగ్గముల సంఖ్యను కలెక్టరుగారిచే నిర్ణయింపబడిన నూలు పంపకము సలహాసంఘములద్వారా సేకరింపబడినవి. ఈ సంఖ్యలను అధికారులు పరిశీలించి, చివరకు కలెక్టరుగారి ఆమోదమునుపొంది జిల్లాలో 36,105 మగ్గములున్నట్లు తేల్చి కార్డులు యివ్వబడెను. కాని మగ్గముల సంఖ్య 24,000 మాత్రమే యున్నదని కలెక్టరుగారు అనుట ఆశ్చర్యముగా నున్నది. కలెక్టరుగారు అధికారపూర్వకముగా జారీచేసిన కరపత్రములో జనవరి నెలలో 387 చేళ్లు, ఫిబ్రవరిలో 408 చేళ్లు పంపకము జరిగినట్లు ప్రకటించారు. కాని అది అబద్ధం. జనవరిలో సుమారు 160 చేళ్లు మాత్రమే పంపకము జరిగినది. ప్రభుత్వమువారు కలెక్టర్ల సిఫార్సులపై ఆధారపడి నిరుద్యోగ భృత్యమును యిచ్చుటకు సిద్ధముగానున్నప్పుడు మన జిల్లాకలెక్టరుగారు దేనికి సంకోచించుచున్నారో తెలియుటలేదు."

మోటారు కార్మికుల నిరాహారదీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 19: గోపాలకృష్ణా మోటారు ట్రాన్సుపోర్టు కంపెనీవారు తాము తొలగించిన 5 గురు కండక్టర్లను తిరిగి పనిలో ప్రవేశపెట్టుటకు ఒప్పుకొనక పోవుట చేత మోటారు వర్కర్సు యూనియన్ కార్యదర్శులలో ఒకరైన శ్రీ వెల్లంకి సుబ్బారావుగారున్నూ, తొలగించబడిన కార్మికులలో ఒకరైన షేక్ పంపైర్‌గారున్నూ నేటి నుండి నిరశనదీక్ష ప్రారంభించినట్లు తెలియవచ్చినది.

5 గురు కార్మికులను తిరిగి పనిలో ప్రవేశపెట్టాలనీ, వారు యిదివరలో కంపెనీలో చెల్లించిన డిపాజిట్లు తిరిగి ఇప్పించాలనీ, కంపెనీలోని కార్మికులందరికి దుస్తులు ఇవ్వాలనీ, సంవత్సరమునకు 31 రోజులు జీతంపై సెలవు యివ్వాలనీ వీరికోర్కెలు.

నరసారావుపేట మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవము

నరసారావుపేట, ఫిబ్రవరి 19: స్థానిక మునిసిపల్ హైస్కూలు 34-వ వార్షికోత్సవము మొన్న ఎడిషనల్ జిల్లా మునసబు పి. రామచంద్రరాజుగారి అధ్యక్షతను జరిగినది. సారస్వతసంఘము, నాగేశ్వరరాయ పఠన మందిరముల కార్యదర్శులు నివేదికలు సమర్పించిరి. హెడ్‌మాస్టరు గారు స్కూలు రిపోర్టును చదివిరి. విద్యార్థులు సంగీత, నృత్య ప్రదర్శనలు జరిపిరి. ఆటపోటీలలో గెలుపొందినవారికి అధ్యక్షుడు బహుమానములు పంచిపెట్టిరి.

ప్రాతిపదిక విద్యాలయ వార్షికోత్సవం

భక్తవత్సలం సంజీవరెడ్డిగారల ప్రసంగములు

హిందూపురం, ఫిబ్రవరి 17: ఇచట ప్రభుత్వ ప్రాథమిక విద్యాశిక్షణాలయం ద్వితీయ వార్షికోత్సవము నేటి మధ్యాహ్నం మంత్రి భక్తవత్సలంగారి అగ్యక్షతన జరిగినది. మంత్రి భక్తవత్సలంగారు, మంత్రి నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావుగార్లతో కలసి పాఠశాలవద్దకు మధ్యాహ్నం 2 గాంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహంగారు, విద్యార్థులు ఘనమైన స్వాగతమొసంగిరి.

ప్రార్థనానంతరం, ప్రాతిపదిక విద్యా సంఘసభ్యులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు మంత్రులు భక్తవత్సలం, సంజీవరెడ్డిగార్లకు స్వాగతమొసంగుచూ ఈ శిక్షణాలయం రెండేళ్లు వయస్సుకలదనియు, ఇది సేవాగ్రామ, శాంతినికేతనముల విశిష్ట సమ్మేళనమనియు దీనివల్ల స్థానికుల ఆశయముల ఫలితములు కలుగవచ్చుననియు ఆశాభావం ప్రకటించిరి.

ఈశిక్షణాలయాన్ని కళాశాలగా మార్చి రాయలసీమలోని పట్టభద్రులకు ప్రాతిపదిక విద్య పునశ్శిక్షణ నొసంగ వీలు కలుగునట్లు చేయవలయునని కోరిరి.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం. యల్. నరసింహంగారు పాఠశాల నివేదికను సమర్పించుచూ, ఈ శిక్షణ పాఠశాల రెండువర్షములక్రింద ప్రారంభింపబడి హిందుపుర పట్టణప్రజలు; పత్రికలు సహకార సహాయములతో అభివృద్ధి పొందుచున్నదనియు, 22 మంది ఉపాధ్యాయులకు పునశ్శిక్షణ ఒసంగబడినదనియు, తెలిపిరి.

గతవత్సరం అక్టోబరు నెలనుండి ఈ జనవరి నెల వరకు దూది సరఫరాలేకున్ననూ 3487 చిలపలనూలు వడుకబడినదనియు, 304 గజములు ఖాదీనేయబడిన దనియుదీనివల్ల రూ358-7-6లభించినదనియు, రూ 21-13-9 పెట్టుబడిపెట్టిన తోటవల్ల రూ 164-12-6 లభించిందనియు, ఈపాఠశాల హాస్టలుదినప్రమాణం 0-6-6 నుండి 0-8-6 వరకు వున్నదనియు, ఆరోగ్యప్రమాణము కూడ వృద్ధిచెందిందనియూ, ఆటలకు కూడా నిధిని ప్రోగుచేసి ఏర్పాట్లుచేయబడినవనియూ వల్లడించిరి. పాఠశాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యములు కలుగజేయాలనియు, వ్యవసాయ కౌశల్యావసరములకై పంపు లభింపజేయాలనియు కోరిరి.

పిమ్మట అధ్యక్షులు భక్తవత్సలంగారు ప్రసంగించుచూ ప్రాతిపదిక విద్యా విధానము నూతనమైనది. నూతన బాధ్యతలతో కూడుకొన్నది. ఉత్కృష్టమైనది. నూలు వడుకుట, స్వావలంబనశిక్షణ నొసంగుటయేగాక వ్యవసాయ శిక్షణకూడ నొసంగినచో మన విద్యసార్థకమవును, అనేక వృత్తి విద్యలతో వ్యవసాయము, నూలు వడుకుట చాల ముఖ్యవృత్తులు" అని చెప్పిరి.

అయినా సుశిక్షితులైన ఉపాధ్యాయులు తగినితమందిలభింపని కారణమున విద్యాలయాలను ప్రాతిపదిక విద్యాలయాలుగా మార్చుటకు యింకా నిర్ణయం జరుగలేదనిరి. ఇండియాలో అన్ని రాష్ట్రాల్లోను వచ్చే ఐదేళ్ళలో ప్రాతిపదిక విద్యా విధానాన్ని అమలు జరుపుటకు భారతప్రభుత్వమువారు కృషి చేయుచున్నారు. మదరాసు ప్రభుత్వంవారు విద్యకు గాను కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇంకా హెచ్చుగా వ్యయం చేయవలసి యున్నది. దేశంలో నూటికి నూరు పాళ్ళు విద్యావంతులుగా తయారు చేయాలి. దేశంలోని అవిద్యను నిర్మూలించి విద్యావంతులుగా ప్రజానీకాన్ని తయారు చేయుటకు మహాత్మాగాంధీజీ మనకు చూపిన మార్గాన్ని మనము క్రమం తప్పక అనుసరించి, గాంధీజీ ఆశయాన్ని సాధించాలి. విద్యలో నూతన సంస్కరణ, మానవుని నిత్యకర్మలలో నూతన విధానాన్ని సంఘాన్ని సంఘటిత పరచుట, విజ్ఞాన వంతులుగా దేశ సౌభాగ్యమునకై కృషిచేయు పౌరులుగా తయారు చేయుటయే యీ నూతన విద్యా విధానము యొక్క పరమ లక్ష్యము. ఈ విద్యా విధానాన్ని జయప్రదముగా ప్రబలంచేసి, దేశసౌభాగ్యానికై పాటుబడవలసినదని మిమ్ములను కోరుచున్నాను. అని భక్తవత్సలంగారు అనిరి. విద్యాలయాల స్వయం పోషకత్వమునే ఉపాధ్యాయులు, విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలని, యీ విద్యాలయం కొంసెం రాబడి కలిగి యున్నందుకు సంతోషిస్తున్నామని చెప్పిరి.

అనంతరం మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు యిలా ప్రసంగించిరి. "బ్రిటిషు వారిపాలనలోని విద్యావిధానం మంచిది కాదని అందరూ ఒప్పుకొనిరి. నూతన విద్యావిధానం కావాలని అందరూ కోరుచున్నారు. అటువంటప్పుడు మహాత్మా గాంధీజీ మనకు చూపిన ఈ విద్యావిధానం మనమములు జరుపుచున్నాము. ఆధునిక విజ్ఞాన శాస్త్రములను విడిచి వెనుకకు నడవడమని చాలమంది ఈ విధానాన్ని విమర్శించ వచ్చు. అయినా విమర్శకులు వేరే విధానాన్ని చూపలేక పోయినప్పుడు వున్న ఈ నూతన విధానాన్ని అనుసరించడం అగత్యము. ఈ విధానం మంచిదేనని అనేక విద్యావేత్తలు అభిప్రాయపడిరి. ఈ విధానంవల్ల ఎటువంటి మంచి ఫలితాలు కలుగునని యిప్పుడే చెప్ప వీలు లేకున్ననూ, ఇదే విధానాన్ని దీక్షతో ఆచరణయందుంచి, ప్రచారముచేసిన మంచి ఫలితాలే కలుగవచ్చునని ఆశించవచ్చు. కొన్ని సంవత్సరాలు కృషిచేసి, తరువాత కలిగిన ఫలితాలను దృష్టియందుంచుకొని అవసరమైతే మార్పులు చేయుట మంచిది."

వార్షికోత్సవ సందర్భమున జరిగిన ఆటల పోటీలలో నెగ్గినవారికి మంత్రి భక్తవత్సలంగారు బహుమతుల నొసంగిరి. ఈ సందర్భమున స్థానిక ప్రభుత్వ బాలికల మాధ్యమిక పాఠశాల విద్యార్థినుల నృత్యము నేర్పాటు చేసిరి. శ్రీ డి. నాగన్న వందనములతో సభ ముగిసినది.

ప్రాతిపదిక శిక్షణాలయ వార్షికోత్సవంలో పాల్గొన్నమీదట శ్రీ భక్తవత్సలంగారు బెంగళూరు మీదుగా రైలులో మదరాసుకు, శ్రీ నీలంసంజీవ రెడ్డిగారు అనంతపురం మీదుగా కారులో ద్రోణాచలానికి బయలు దేరిరి.

ఉపాధ్యాయ నియోజకవర్గములకు ఇతరులనర్హులు

మాధవమీనన్‌గారికి కర్నూలు ఉపాధ్యాయుల విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 18: న్యాయ, విద్యా శాఖల మంత్రి కె. మాధవమీనన్ గారు నిన్న నిచ్చటికి వచ్చిరి. రహదారి బంగళాలో విడిసినవారిని స్థానిక ప్రముఖులు ప్రభుత్వోద్యోగులు పలువురు కలుసుకొనిరి. కర్నూలు లోకసేవాసంఘము తరఫున దంగుపల్లి సుబ్బశాస్త్రిగారు మంత్రిగారిని కలుసుకొని స్థానిక పురపాలకోన్నతి పాఠశాలలలో జరిగిన బోధనా రుసుముల పెంపకమును నిలుపుదల చేయించమని కోరిరి. పై ఏడాది కైనను తగు వసతులు ఏర్పరచి ఈ స్కూలులో అధిక సంఖ్యాకులైన విద్యార్థుల ప్రవేశమునకు అవకాశములు కల్పించవలెననిరి. ఈ జిల్లా నెనుకబడిన జాతుల సంఘ అగ్యక్షుడు పగిడాల గ్రామములో రాగులచెరువువద్ద వ్యవసాయిక, వృత్తి పాఠశాలను ఏర్పరచి, నెనుకబడినజాతులవారికి వారి వారి కులవృత్తులలో సుశిక్షణ నిప్పించవలెననిరి. మంత్రిగారు యీ విషయములలో తగు చర్యలు తీసుకొనగలమనిరి.

సాయంకాలము కోట్లు హైస్కూలులో ఈ జిల్లా ఉపాధ్యాయ సంఘమువారి యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో మంత్రిగారు పాల్గొనిరి. ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు డి. ఎన్. బాబురావుగారు మంత్రిగారిని ఆహ్వానించిరి. గిల్డ్సు కార్యదర్శి హెచ్. కృష్ణమూర్తిగారు తమ సంఘము గత 25 వర్షములుగా చేసిన కృషిని వివరించుచూ, ప్రస్తుతము ఉపాధ్యాయుల ఉపయోగార్థము ఒక భవనమును నిర్మించి అందు విద్యా ప్రదర్శనము, పుస్తక భాండాగారము ఏర్పాటు చేయ నున్నామనిరి. ఉపాధ్యాయ వృత్తిలో నేర్పడియున్న సాధకబాధకములను వివరించుచూ ఒకే అర్హతలు గలిగిన ఉపాధ్యాయులకు వ్యత్యస్త వేతనములు ముట్టుచుండుటను ఉదహరించిరి. ఉపాధ్యాయులు కానివారు సైతము ఉపాధ్యాయ నియోజక వర్గమునుండి ఎన్నికలకు నిలబడనగునని రాష్ట్రప్రభుత్వము కేంద్రమునకు చేసిన సూచనను నిరసించిరి.

మంత్రిగారు పైవిషయములకు సమాధానము లిచ్చుచూ రాష్ట్ర ప్రభుత్వము యిప్పటికి ప్పుడే రు 13కోట్లను విద్యకై వెచ్చించుచున్ననూ, విద్యాభివృద్ధికి చేయవలసిన వ్యయమింకను ఎంతైనా వున్నదనిరి. సమాన అర్హతలు గల ఉపాధ్యాయులకు సమానవేతనములు ముట్టుట సూత్రప్రాయముగ సవ్యమైనదిగా తోచినప్పటికినీ, దానిని అమలు జరుపుట కష్టతర సాధ్యమైన విషయముగా పరిణమించినదనిరి. ఉపాధ్యాయులు తమ నియోజక వర్గముల నుండి ఇతరుల ఎన్నికలకు నిలబడరాదను కోరికతోపాటు, తాము యితరుల నియోజకవర్గములో జోలికి పోరాదను నియమమును కూడా పాటించుకొన గలరా యనియడుగుచూ, రాష్ట్ర ప్రభుత్వము కేంద్రమున కంపిన యీ సూచన ఉపాధ్యాయులకు ఎట్లు తెలియవచ్చినదీ తమకు ఆశ్చర్యముగా నున్నదనిరి. ఉపాధ్యాయుల ఉపయోగార్థము నిర్మింపనున్న సంస్థ, ఇంటి ముచ్చట్లు చెప్పుకొను రచ్చగాగాక, ఉపాధ్యాయులు పరస్పరము సరికొత్త విజ్ఞానాంశములు తెలుసుకొను స్థలముగా వెలయవలెనని ఆశించిరి. కె. ఎన్. పశుపతిగారి వందనములతో సభ ముగిసెను.

ఉస్మానియా కాలేజీలో ప్రసంగము

స్థానిక ఉస్మానియా కాలేజి తృతీయ వార్షికోత్సవములో మంత్రిగారు పాల్గొనిరి. ప్రిన్సిపాల్‌గారు నివేదికను సమర్పించుచూ ఈ యేడు 586 మంది విద్యార్థులు, 36 మంది అధ్యాపకులు కలరనియు, వసతులు చాలక 78 మంది విద్యార్థులకు మాత్రము హాస్టలు సౌకర్యము కల్పించినామనియు, భవన నిర్మాణ ప్రయత్నము పైఏడాదికైనా పూర్తి కాగలదనియు తెలిపిరి. కాలేజి పరిపాలక వర్గ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఖాన్ (ఎం. ఎల్. ఎ.)గారు ఈ కళాశాల స్థాపింప కృషి చేసిన అబ్దుల్ హక్కుగారి సేవను కొనియాడిరి. దీనితోబాటు వృత్తివిద్యల కళాశాల స్థాపనకూడా జరుగవలెననిరి. కుట్టిమాలు అమ్మాళ్ గారు ఇచ్చటకు రాలేని కారణమున ఆమె బదులుగా హైకోర్టుజడ్జి బషీర్ అహమ్మద్‌గారు చదువులలోను, ఆటపోటీలలోనూ గెలుపొందిన వారికి బహుమానములు పంచిపెట్టిరి. వీరును అబ్దుల్ హక్‌గారిసేవను ప్రశంసించుచూ, స్త్రీవిద్యకుకూడా అబ్దుల్ హక్‌గారివంటివుదారులుకృషిచేయవలెననిరి.

మంత్రిగారు ప్రసంగించుచూ ఈ కాలేజిలో 125 మంది మాత్రమే మహమ్మదీయ విద్యార్థులున్నప్పటికిని, కాలేజి స్థాపనకు విరాళమిచ్చిన వారిలో అధిక సంఖ్యాకులు మహమ్మదీయులే అయివుండుటవలన ఈ కళాశాలలో మతరహితమైన వాతావరణ మేర్పడినట్లు ఋజువగుచున్నదనిరి. డాక్టరు అబ్దుల్ హక్కుగారి సేవను ప్రశంసించుచూ, అట్టి సేవాదీక్షను ఇకపై యువకులే వహించుట సముచితమనిరి. అబ్దుల్ హక్‌గారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసెను.

మంత్రిగారు నేటి వుదయం గుత్తిమీదుగా మద్రాసుకు వెళ్లిరి. స్వ. వి.

మహబూబునగరము

గత వారమురోజులుగా ఇచ్చటజరుగుతున్న వయోజనవిద్యా వారోత్సవములు ఈ 17 తో ముగిసినవి. నాటిసభకు కార్మికశాఖ మంత్రి వల్లూరి బసవరాజుగారు అగ్యక్షతవహించిరి. మాధవరావుఅవ్వారి, జిల్లాకలెక్టరు సి. శేషగిరిరావుగార్లు, తదితర ప్రముఖులు ప్రసంగించిరి. వయోజనవిద్యా ప్రచారసంఘ కార్యదర్శి నివేదికను సమర్పించిరి. జిల్లా విద్యాశాఖాధికారి ఎ. వి. రామచంద్రరావుగారు కాంగ్రెసుహయాములో జరిగిన వయోజన విద్యాప్రచారమును వివరించిరి. వేంకటరామనరసయ్య, వేంకటరెడ్డి గార్లు రచనకును, స్థానిక బాలభట సంఘమునకు బుర్రకథ ప్రదర్శనమునకును, సి. గోపాలరావుగారు ప్రత్యేకపతకములనుబహూకరించిరి. మంత్రిగారు కేంద్ర కార్యకర్తలకు ఫారితోషికములు పంచిపెట్టిరి.

పోలీసుల మిలాఖత్తు మాటవట్టి పొల్లు

షోబుల్లా హత్యకేసులో రజ్వీ పకీలు వాదన

సికిందరాబాదు, ఫిబ్రవరి 20: షోబుల్లా ఖాన్ హత్యకేసు అప్పీలు విచారణలో రజ్వీ తరఫున వాదిస్తూ, పోలీసులు తన కక్షిదారుకు సహాయపడుతూ వుండిరని అనుమానించడం 'వట్టి అసంగతం' అన్నాడు.

పోలీసు చర్యకు పూర్వం పోలీసులు కాశిం రజ్వీతో మిలాఖత్తయి వుండిరనడానికి సాక్ష్యమేమీ లేదన్నాడు. "పోలీసు చర్య అనంతరం పోలీసు అధికారులందరూ హిందూవులే. అందులోనూ చాలా మట్టుకు అందరూ బయటివారే. వారు తన కక్షిదారుతో సంబంధం పెట్టుకొని వుండిరనడం పొసగదు" అన్నాడు.

జమ్రూద్ మహలులో రజ్వీ ప్రసంగాన్ని ఉటంకిస్తూ, ప్రాసిక్యూషన్‌వారు దానికి లేని పోని ప్రాముఖ్య మిచ్చారన్నాడు. అందులో షోబుల్లా ప్రమేయమే బొత్తిగా లేదన్నారు. కాబట్టి దానికీ, ఈహత్యకూ సంబంధముందనడం అసంగతమన్నాడు.

మెకన్నా వాదం పూర్తికాకుండానే కోర్టువారు నేటికి సభ చాలించారు.

21-వ తేదీ విచారణ

హైదరాబాదు, ఫిబ్రవరి 21: షోబుల్లా ఖాన్ హత్యకేసు అప్పీలు విచారణ సందర్భంలో ఇవాళ రజ్వీ వకీలు మెకన్నాగారు మాట్లాడుతూ ప్రాసిక్యూషన్ సాక్షులలో ఇద్దరిమీద అప్రమాణపు ప్రతి నేరం మోపారు.

చాలామందికి అత్యాప్తి కలిగించినా సరే, కాశిం రజ్వీని విడిపించవలసిందిగా ఆయన విన్నవించారు.

కొత్త సాక్షులను విచారించడానికిన్ని, తన కక్షిదారును పునర్విచారణ చేయడానికిన్ని ప్రాసిక్యూషన్‌వారు తెచ్చిన ప్రతిపాదనను ప్రతిఘటించిన పిమ్మట మెకన్నాగారు తన వాదాల సారాంశాన్ని వివరిస్తూ వచ్చాడు.

కచ్చితమైన ఆధారంతో అతడు తప్పు చేసినట్లు దృఢంగా రూఢి అయితే నే తప్ప ఏవ్యక్తియొక్కగాని జీవితాన్నీ, స్వేచ్ఛనూ తొలగించడానికి వల్లకాదని ఆయన అన్నాడు.

దర్యాప్తు ఉద్యోగి అయిన హమీదుద్దీనునూ, షోబుల్లాఖాన్ బావమరదియైన ఇస్మాయిల్ ఖానునూ 'అసత్య అప్రమాణ నేరా' నికి గాను ప్రాసిక్యూషన్ చేయడాన్ని కోర్టువారు మంజూరు చేయవలెనని ఆయన కోరాడు.

2, 3 నిందితుల వాఙ్మూలాలు రజ్వీని విడిపించే ఉద్దేశ్యంతో పోలీసులు ప్రచోదింపగా చేసినవన్న సూచన 'విచేచనాపూర్వక'మైందికాదన్నాడు.

అప్రూవరు అనీరు వట్టి అబద్ధాలకోరుఅనీ, నమ్మరానివాడనీ చెప్పాడు.

ఇంతలో నేటి విచారణ ముగిసింది.

22-వ తేదీ విచారణ

సికిందరాబాదు, ఫిబ్రవరి 22: షోబుల్లా ఖాన్ హత్యకేసు అప్పీలు విచారణలో నేటి దినం మునీంఖాన్, మొహసిన్‌రజాల తరఫున వకాల్తాపుచ్చుకొన్న ఎ. డి. గ్రాంటుగారు వాదిస్తూ, తన కక్షిదారులు విడుదల కాబోతున్నప్పుడు, మరింక వేరే సాక్ష్యాలకు పాకులాడడమెందుకన్నాడు. "నా కక్షిదారులు ఏమీ యెరగని వట్టి అమాయకు"లన్నాడు.

"ఒకవేళ కొత్త సాక్షులనేగనక పిలిచేటట్టయితే, ఎవరి ఎదుటనైతే నిందితులు నేర మొప్పుకున్నాడో ఆ పోలీసు ఉద్యోగి ఘోషస్ వేసుకూడా పిలిపించాలి. ఆయన మూడవతరఫు పద్ధతులకు తమలనుపాల్జేసినట్లు నిందితు లిద్దరూ చెప్పుకొన్నారు. కాని, ట్రిబ్యూనలువారు ఆయనను పిలిపించి విచారించనేలేదు. పైగా, వారిని తప్పుదారిని పెట్టినందుకు దర్యాప్తు ఉద్యోగి హమీద్దీన్ ఖానును ప్రాసిక్యూషన్ చేయాలి."

గ్రాంటు వాదం ఇంకా సాగుతున్నది.

హైదరాబాదు వార్తలు

వస్త్రవ్యాపార లైసెన్సులు

వస్త్రవ్యాపార లైసెన్సులు పునరుద్ధరించుకొనే సందర్భంలో సప్లయి శాఖ నుంచి పొందిన పైకం రసీదులు పోగొట్టుకొన్న వ్యాపారస్థులు డూప్లికేట్ల కోసం ఇకమీదట తమజిల్లా లేక, ప్రాంతంలోని చెక్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని సప్లయిశాఖవారు ప్రకటించారు. దరఖాస్తులోవారు లైసెన్సువారుపేరు, లైసెన్సు నంబరు, రసీదు ఇచ్చిన తేదీ ఉదహరించాలి. డూప్లికేటుకు ఫీజు రూ. 1/-. స్టేట్ బ్యాంక్‌లోగాని, ప్రభుత్వ ట్రెజరీలోగాని మేజర్ హెడ్ 49, మైనర్ హెడ్ 10, టెక్స్ క్రింద డూప్లికేట్ చలాన్ ద్వారా చెల్లించాలి.

ఇనుము ఉక్కు కంట్రోలు ఉత్తరువులు

భారత ప్రభుత్వం 1946 అత్యవసర సరఫరాల తాత్కాలిక అధికారాల చట్టం ప్రకారం అమలుచేసిన 1941 ఇనుము, ఉక్కు, (ఉత్పత్తి, పంపిణీ కంట్రోలు) ఉత్తరువు, 1941 ఇనుము, ఉక్కు (స్క్రాప్ కంట్రోలు) ఉత్తరువు 1950 సెప్టెంబరు 12 నుంచీ హైదరాబాదు రాష్ట్రానికి కూడా వర్తింప చేయబడినవి. ఆ తేదీనుంచి 1350, 1352 ఫసలీల హైదరాబాదు ఇనుము, ఉక్కు క

రేడియో

ఫిబ్రవరి 24 శనివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 సం. వి. సుబ్బలక్ష్మి) 7-30 పిల్లల కార్యక్రమం 8 అంగ్లమున 8-15 రోజుల కోసం పాట (శి).
మ॥ 1 ప్రభాతవాణి (శి). మన పిల్లలకు ఏమి కావాలి. రచన. మీనాక్షి రాజారావు. 1-30 అంగ్లమున వా॥ 1-40 గానమధుర (శి). సి. ఎ. కోవన్. ఎస్. జి. కిట్టప్ప 1-50 తెలుగున వా॥ 4 తాజాగా మన భాషలో సంగీతం ప్రసంగం జి. ఎ. ఎ. మాండ వాయిద్యగానము మరియాలోచం.
సా॥ 5-30 అన్నమాచార్యులవారి కీర్తనలు 6 అంగ్లమున వా॥ 6-16 హిందీలో వా॥ 6-20 పాటకి ప్రకటనలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం ఆంధ్రదేశపు ముద్దుగుమ్మలు పాడు ప్రసంగం ముప్పిళ్ళవారాలు. పిల్లలకిష్టమైన రేడియో విశేషాలు ప్రతి ఆదివారాలు. పిల్లలకిష్టమైన రేడియో విశేషాలు 7 తెలుగున వా॥ 7-15 పిల్లల కార్యక్రమం సంగీతం (శి). ప్రోహి. కృష్ణమీడియా మల్లిఖార్జున 7-30 ఉపనిషత్తులలోని కథల ఉత్తరాలు వారాలు 7-45 కథలలో నా యెడి. కథాపాటలతో బాలిక నాటక పద్యకథలు సంయోగి రావు సినీనటులందరు రేడియో. సంవాదం మున్నగునవి. నాటకరచన కూర్పు బుద్ధిదాయ 9 అంగ్లమున వా॥ 15 ఎం. ఎస్. పాంచజన్యవారి (శి). 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 ఎం. ఎం. ముప్ప 8 అంగ్లమున వా॥
మ॥ 1 మహిళాలోకపు పాటలలో యువగీతి శాస్త్రీయ సినిమా పాటల ప్రసంగం జి. ప్రసాద్ బాలాంబ పి. రేడియో నాటి 1-30 అంగ్లమున 1-40 హిందీలో వా॥ 1-5॥ పిల్లల సంగీతం (శి). 10 (బి) నాటి 2-15 పాట. కంటిపాటవారి 15 పిల్లలు (శి) 4-0 (బి) పాట.
సా॥ 5-30 ఎస్. వి. బాలకృష్ణ 6-0 అంగ్లమున వా॥ 10 పాటలు ప్రకటనలు. వాతావరణము. 6-20 మా దాటిపోయిన 7 గీతమంతం (శి). 7-30 పిల్లల సంగీతం 7-45 దేవరోడ నారాయణయ్యంగార్ వీణ 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లమున ప్రసంగం 9-30) పరి 10 పాశ్చాత్య సంగీతం (శి) 10-30 గీతం

మద్రాసు (సి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 అనంతలక్ష్మి కథ (శి). 7-30 బాలానందం నిర్వహణ న్యాయ పిల్లల రాండోడ్ పాట అక్కయ్య కిట్టు పిల్లల నాటిక ఆట పుంపాట (శి) పిల్లల పాట పద్యాలు బాలమిత్రి పాట.
మ॥ 1 గీతమాలిక (శి). 1-30 (ఎ) పరి. 1-40 సంగీతం (శి) 1-50 తెలుగున వా॥ 2 వేణువు మువిద్యాంసుడు 2-1॥ పిల్లల కార్యక్రమం ఎమిళ 4 పిల్లల కార్యక్రమం అంగ్లమున 4-30 పాశ్చాత్య సంగీతం (శి).
సా॥ 5-30 (ఎ) పరి. 6-20 సాయంసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం స్వయంసమృద్ధి గ్రామమైన సాగు ప్రసంగం ముని లక్ష్మీనారాయణ తీ సత్యాన్వేషణ గేయం విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం సినిమా సంగీతం (శి). ప్రోహి. అర్థపట్టీపురు. స్వామి 7-30 మనోధర్మ సంగీతం రాగం తానం పల్లవి వింజమూరి వరదరాజయ్యంగార్ 7-45 (ఎ) 9-30 ఎస్. జి. కిట్టప్ప (శి). 9-45 ఎ. ఐ. రియల్ ఆర్కెస్ట్రా 10 లాక్షియ సంగీతం సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం వెంకట్ వైద్య గవర్నర్ అరియకుడి రామానుజయ్యంగార్ 10-30 వ.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో నేటి కార్యక్రమం 7-20 పయోధిలో వాద్యము 7-30 కమలా సుందరం 8 అంగ్లమున వా॥ 8-15 ఖయాల్ సి. దేశపాండే 8-30 తైరవ్ కీర్తనలు పీగంఇన్స్టియాక్ సి. ఎస్. దేశపాండే.
మ॥ 12-30 భజన్ (శి). 1 రోషనారా (శి). రాగమాలిక (శి). 1-30 అంగ్లమున వా॥ వాద్యగీతి (శి) 1-50 తెలుగున వా॥
సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 అంగ్లమున 6-10 ప్రాంతిక ప్రకటనలు 6-20 పి. బాగ్యలక్ష్మి గ్రామఫోను గీతాలు 7 తెలుగున వా॥ 7-15 సినిమా చిత్రమాలిక చరిత్ర పిల్లలకు విశేషాలు పిల్లల్ దరలు వాతావరణము 8-30 ఉత్తరదక్షిణ గీతము తిప్పిసుంది రిలే 9 అంగ్లమున వా॥ 9-15 రోజు వా॥ 9-30 పిల్లికథలు 10-15 ముగింపు.

మత్తూరు జిల్లా కాంగ్రెస్ సేవా సంఘ కార్యవర్గ ప్రథమ సమావేశము మార్చి 3 న హైస్కూలులో జరుగును.

సర్వారావుపేట తాలూకా వ్యవసాయ కాంగ్రెసు మహాసభ ఈ 25 న మార్టూరు గ్రామాలు లచ్చన్నగారి అధ్యక్షతన జరుగును.

నగరంలో చక్కెర సప్లయి స్థితి

తాత్కాలిక కొరత

చెన్నపట్నం, ఫిబ్రవరి 21: చెన్నపట్నానికి కొన్ని రోజులుగా స్థానిక మిల్లుల నుండి గాని, విదేశముల నుండి గాని చక్కెర సప్లయి అంచనా పోవడంతో రేషను అంగళ్ళకు కావలసినంత సప్లయి లభించక ప్రజలకు గత వారం లో రేషను లేక పోయినది. చక్కెర కొరత తాత్కాలికముగా కొంత తగ్గించి యివ్వవచ్చునని రేషను అంగళ్ళవారికి అధికారులు ఉత్తరు ఘనచేసినట్లు తెలియుచున్నది. నిన్న నెల్లికుప్పము నుండి 3000 బస్తాల చక్కెర నగరమునకు వచ్చినదనియు యీవారాంతములోగా ఆ చక్కెరను రేషను అంగళ్ళకు బట్వాడా అవునని యు అందు చేత ప్రజలు తమ రేషను బదులు కొరకు బహు శాయెట్టి యిబ్బందియును ఉండబోదనియు తెలుపబడుచున్నది. ఇదియుమాగాక విదేశములనుండి రావలసియున్న 9,000 టన్నుల పంచదార ఫిబ్రవరి 28 వ తేదీ రావచ్చునని ఎదురుచూచుచున్నది. ఆ సప్లయి అందినచో చక్కెర సప్లయి విషయంలో యేమాత్రం వత్తిడిలేకపోవచ్చునని అధికారులు ఆశించుచున్నారు. రేషను అంగళ్ళలో తెలిసినకొలది అధికారులు తాత్కాలికముగా ఏర్పాటు చేసిన విషయమని అన్నశాఖ్యతపైనది కొదనియు సప్లయి లేని కొరతయున్న కొద్దు దాములు బయలేక పోయిన చక్కెర రేషను కాలపరిమితి పట్టదనియు కొత్తగా అందే సప్లయినుండి ఆరేషను సయితము తీసుకొనవలసునని యు సివిల్ సప్లయిస్ అధికారులు తెలిపిరి.

కార్యదర్శి ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 21: పంచదార రేషన్ ప్రమాణము తగ్గించనుని ప్రభుత్వము రేషన్ ఆఫీసరుకు వుత్తర్వు ఇవ్వలేదని ఆహార కార్యదర్శి నేడు తెలిపిరి.

నగర రేషనింగు కొనుగోళ్లు 40% పంచదార రేషనీను తగ్గించనుని వుత్తర్వులు వచ్చినట్లు నోటీసులు తగిలించినవంగతి తెలుపగ ఆహార కార్యదర్శి పైవిధముగా తెలిపెను. ఈవారము లో నెల్లికుప్పము, ఉత్తర దేశమునుండి 400 టన్నుల పంచదార వచ్చినదనియు, రేషన్ ఆఫీసరు ఇచ్చిన వుత్తర్వు రద్దుఅయి ఈ వారమునుండి మామూలుగ పంచదార సప్లయి అవుతుందని కూడ ఆహారకార్యదర్శి తెలిపిరి.

ఉద్యోగ వార్తలు

మదరాసు, ఫిబ్రవరి 21: డిప్యూటీ కలెక్టరు శ్రీ టి. జి. నరసింగరావునాయుడు గారికి ఏప్రియల్ 1 నుండి 2 నెలలు శెలవు మంజూరుచేసిరి.

సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. పి. రామునిమీనన్‌కు మార్చి 1 తేదీ నుండి 3 నెలలు శెలవొసగిరి.

జయప్రకాశనారాయణ్

మదరాసు, ఫిబ్రవరి 20: బ్యాంకు ఉద్యోగుల సంఘంవారు జయప్రకాశ నారాయణ్ గారిని దర్శించి తమ యిక్కట్టుల గూర్చి తెలుపగా, వారిసంఘమునందు ఉద్యోగులందరుచేరి ఆందోళనచేసిన లాభముండునని సలహాచేసిరి. బాంకులన్నింటిని ప్రభుత్వం వశం చేసుకోవాలని సోషలిస్టు పార్టీ ఉద్దేశమని తెలిపిరి.

ఎన్. జి. రంగాగారు నేడు జయప్రకాశ నారాయణ్ గారిని వారి యింటివద్ద చూచిరి. రంగాగారు మధ్యప్రదేశమంత్రి డి. పి. మిశ్ర గారిని వారి బసయందు చూచిరి.

మదరాసు వార్తలు

ఆడపిల్లలని అల్లరి చేసినందుకు శిక్ష

మదరాసు తాంబరం—నాంబరం మధ్య ఎలక్ట్రిక్ రైలులో ప్రయాణించుచున్న విద్యార్థినులను అల్లరిచేసిన వేరానికి ఎనుగురు వైద్య పేషెంట్లు సంబంధం, మరి 8 రికి పెరి రూ 35/- జరిమానా, రిప్పే 6 వారాల కఠినశిక్ష విధించిరి. ఏడాది వరకు పత్రికా పత్రికలలోనికి రాయుటకు వీలు లేదని జాంబుపుచ్చుకొనిరి.

కార్పొరేషను విద్యాబడ్జెటు

మదరాసు కార్పొరేషను ప్రాథమిక విద్యాశాఖ వ్యయపట్టిక 1951-52 సంవత్సరములతో నిన్న సాయంకాలం అంగీకరించబడెను.

ఉపాధ్యాయుల జీతాలు 1951 ఏప్రిలు 1నుండి 35-2-65 స్కేలు అనుసరించి యివ్వాలని టి. ఎం. రామస్వామిగారు ప్రతిపాదించిరి. ఇది ప్రభుత్వంవారు అనుమతించనిది చేయబడలేదు. జవరలు నిధినుండి యివ్వాలి. ఇదివరకు కొంతుసారలు ప్రభుత్వం వద్దకు రాయబారం పంపినా అంగీకరించలేదు. ఇంతోసారి రాయబారం పంపుటకు మర్యాదకాదు అని మేయరు సూచించెను. ప్రభుత్వం వద్దకు తిరిగి రాయబారం పంపాలని వేరొక సభ్యుని సవరణతో గూడి మొదటి సవరణ అంగీకరించబడెను.

ఈ సంవత్సరం 12 క్రొత్త పాఠశాలలు తెరుచుటకు బడ్జెటులో నూచన నిలరు. 16 తెరువాలని ఏకాంబర నాయకుగారు సవరణ ప్రతిపాదించగా, సవరణతో గూడి బడ్జెటు అంగీకరించబడెను.

గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం

మదరాసు, ఫిబ్రవరి 20: గ్రామపరిశ్రమల అభివృద్ధి స్కీము అమలు జరుపుటకు సహకార సంఘాలను ఏర్పాటుచేయ ప్రభుత్వం వారు నిశ్చయించిరి.

ఇందుకుగాను కొందరు ఉత్సాహవంతులగు కర్మకారులకు ప్రత్యేక సులభ పని ముట్లను సప్లయి చేయుటకు, గ్రామములందు యీ పనిముట్లు ముడిపదార్థాలు నిలువ వాయుంచుటకును 1950లో ఒక స్కీము మంజూరుచేసి యుండిరి. కీటి పంచకం గ్రామ పునరుద్ధరణ ఆఫీసరు చేతులో నుండెను, ఇక ముందు యిందుకు గాను ఏర్పడే సహకార సంస్థలకు ఒప్పగించబడును.

జిల్లా కొక ఫిర్కా చొప్పున 25 జిల్లాలలో యిది అమలు జరుపబడును. గ్రామములందు ఏర్పడు సహకార సంఘాలు 12 ఫిర్కా పరిశ్రామిక సహకార ఫెడరేషనుకు జత చేయబడును. 12 ఫెడరేషను 12 ఫిర్కాలందు స్థాపించబడును.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 22:

బంగారు-పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరణ
1-కి ఎడ్వర్డుబొమ్మ పేల్బులాక్కులతో పవర్ రు.78-2-0
పెట్టా బంగారు తులం 114-14-0 మూన బంగారు 113-10-0 పీపరపెంది తులం 100-4 (రెడి) 194-0-0 పెండి తులం 1-కి 1-15-6.

వేరుశనగ: (531 పౌ 1-కి ఎక్సుకోస్తా గిద్దలూరు పెషిస్ - పేల్బులాక్కులో పవర్) కొత్తది కోర హాండర్ రు. 250-0-0
వేరుశనగ నూనె ఎక్సుపెల్లర్ బిలో 3% యస్. యస్. ఎ. రు. 457. 458
పెంకాయ నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటికి క్వింటాల్ రు. 41-4-9

ఆముదం
500 పౌనుల గల డాపల ఒకటికి "నరసాపాపుపేట" స్టాక్ లేదు.

పంచదార
"హోసపేట" (2 అంగుళ) రు. 91-0-3

విమాన యానము నేర్చుకొనుడు

భారత యువతీ యువకులకు అధ్యక్షుని ఉద్బోధ

కొచ్చిన్, ఫిబ్రవరి 20: భారతీయ యువకులను యువతులను అధిక సంఖ్యాకులుగా విమానయానమును నేర్చుకొన వలసిన అగ్నిహోత్రుడు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడిచ్చట ఉద్బోధించిరి. విమానములు వచ్చిన తరువాత ప్రపంచపరుగు నందలి వివిధ దేశములు ఇన్ని హితములయ్యెనని, భారతి దేశము యితర దేశములతో సమముగా నుండవలసిన యెడల విమానయాన శాస్త్రము అభివృద్ధి కావలెనని ఆయన చెప్పెను.

జాతీయ సైనిక పరిశ్రమలలోను, పౌర పందేములలోను పాల్గొని గెలిచిన వారికి బహుమతులిచ్చుటకు నేడు అగ్నిహోత్రులు యిచ్చుటకి వచ్చిరి. బహుమాన ప్రదానానంతరము అగ్నిహోత్రుడు ప్రసంగించుచు సైనికయానములో భారతీయులు చూపుచున్న ఉత్సాహము సర్వకారణమును చున్నదనిరి. భారతి దేశ పిశోష్టస్థితి విమానయానమునకు అనుకూలమైనదని, విమానయానము అపాయకరమైనది కాదని, ఆయన చెప్పెను. సైమానిక సమాజపు ప్రారంభదినమున విమాన బోధనమును బోధించు ప్రధానాధికారి మరణించినందులకు అధ్యక్షుడు సంతాపము సలిబుచ్చి ఇంతమాత్రము చేతి యావకులు నిరుత్సాహ పడి విమానయానము నేర్చుకొనుట మానరాదనిరి. భారత పారిశ్రామికాభివృద్ధిలో యంత్రములు మున్నువాని కొరతి తీరునని, అప్పుడు విమానయానము శీఘ్రముగా అభివృద్ధి యగునని. పందములలో పోటి చేసిన వారిని, ముఖ్యముగా స్త్రీలను అధ్యక్షుడు అభినందించెను.

పయోజన విద్యాబోధన

తిరువనంతపురం, ఫిబ్రవరి 19: మదరాసు దక్షిణ భారత పయోజన విద్యాబోధన సంఘమునకు ఈ పాధ్యక్షులైన శ్రీజి. హరిసర్వోత్తమరావుగారు నేడు తిరువనంతపురమందు మొట్టమొదటి పయోజన విద్యాబోధన పరిశోధన కేంద్రమునకు ప్రారంభోత్సవము జరిపిరి. తమ ప్రారంభోపన్యాసములో హరిసర్వోత్తమరావుగారు యిట్లు చెప్పిరి. భారత దేశమంతటను 5 schoolలలో విద్యావ్యాప్తి జరుగవలసియున్నది. ఈ విద్యావ్యాప్తికి అనుసరణముగా పయోజనవిద్య కూడా వ్యాపింపవలసియున్నది.

ఈ విద్యాబోధన పరిశోధన కేంద్రములో పురుషులు స్త్రీలు 50 మందికి శిక్షణ యుపంగబడును. ఈ శిక్షణ 6 మాసములలో ముగింపబడుచుండును. వ్యవసాయము, పశుపోషణము, ఆరోగ్యవిధానము, ఆర్థిక విషయములు మున్నగు అనేక విషయములలో శిక్షణ యొసంగబడును.

కలకత్తా వద్ద ప్రాచీన నగర శిథిలాలు

కలకత్తా, ఫిబ్రవరి 20: డయమండు హార్బరుకు 2 మైళ్ళ దూరమునన్నున్న బల్ సిధ్రా గ్రామమువద్ద ఒక క్రొత్తనెరువు తవ్వుచుండగా అత్యంత ప్రాచీనమగు నగరముయొక్క శిథిలము కనబడెను. పై పైనత్రవ్వినప్పుడు ఎముకలతో కూడిన కొన్ని కుండలు కనబడెను. నిరుపయోగమైనవని తలచి యీకుండలను పారవేసిరి. ఇంకా లోతుకు త్రవ్వగా యిటుకలతో కట్టిన యిండ్లను నడులు, పెరిగుపెట్టిన నల్లకుండలు, ఎఱ్ఱకుండలు కన బడెను. ఇవి ఉత్తర హిందూస్థానములో కనబడిన 2 వేల నాటి కుండలవలెను మదరాసు దగ్గర రోసునరేవు ఆరిక్ పెడూలో కనబడిన కుండలవలెనున్నవి.

పాకిస్తాన్‌కు నూలుబట్టల ఎగుమతి

బొంబాయి, ఫిబ్రవరి 20: పాకిస్తాన్‌కు నూలుబట్టలు ఎగుమతిచేసే నిమిత్తం కోటాలు నిర్ణయించే విషయంలో అనుసరిస్తున్న విధానం పూర్తిగా మార్పు చేయవలసినదని బొంబాయిలోని పాకిస్తాన్‌కు బట్టలు ఎగుమతి చేసే వ్యాపారస్థుల సంఘం భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఎవరు మొదట దరఖాస్తులు పెట్టుకుంటే వారికి అనుమతులు ఇచ్చే పద్ధతికాక, ఈ విషయంలో కూడా 1949-50 లో ఎగుమతి చేసిన మొత్తాలు ప్రాతిపదికగా అనుమతులు ఈయగలని ఈ సంఘం ఒక నివేదికలో సూచించింది.

నేపాల్ మంత్రులకు నివాసాలు: కార్లు

ఖాట్మాండు, ఫిబ్రవరి 20: నేపాలు తాత్కాలిక ప్రభుత్వంలోని మంత్రులు శ్రీ వీశ్వేశ్వర్ ప్రసాద్ కోయిరాలా, భరత్కేశర్మ, భద్రకాలిమిశ్ర గారలకు త్రిభువన్ రాజ్ లోని ప్రభుత్వ అతిథి భవనాలను నివసించార్థం యిచ్చారు. వారికి తలాఒక కారూ సాయుధ రక్షణ భట దళాలుగూడా ఇవ్వబడాయి. తతిమ్మా మంత్రులు ఖాట్మాండులోని తమ తమస్వంతి ఇళ్లలోనే ఉంటామన్నారు. వాణిజ్య పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ గణేశ్ మన్ సింగ్ గారు తమ ఇంటివద్ద కావలా పెట్టుకోడానికి అంగీకరించలేదు.

బొంబాయిగవర్నరు బస్సుప్రయాణం

బొంబాయి, ఫిబ్రవరి 20: తన కెబ్బయి రెండేండ్ల జీవితంలోనూ ఎన్నడూ చేసి యెరగని బస్సు ప్రయాణం నిన్నటి దినం సాయంత్రం మొట్టమొదటి సారిగా బొంబాయి గవర్నరు రాజాముహారాజసింగు గారు చేశారు. నడిబొంబాయిలోని ప్రభుత్వ భవనం నుంచి బయలు దేరిన వారు వాళ్లిద్దరు ఎక్కుతూ ఉండిన ఒక బస్సు ఎక్కి అయిదు మైళ్ళ దూరంలోని తులాబా దాకా అందులో ప్రయాణం చేశారు. తిరిగి వచ్చేటప్పుడుమాత్రం ప్రభుత్వ భవనపు బగ్గీలోనే తిరిగి వచ్చారు కొండి.

ఈ మధ్యనే ఈ మహారాజుగారు ఒక నాడు బొంబాయి సబర్బన్ లోని ఎలక్ట్రిక్ రైలులో ఒక సూపర తరగతి పెట్టెలో ప్రయాణం చేశాడు.

బొంబాయి ప్రభుత్వ ప్రజాభిప్రాయమన్నన

కంట్రాక్టు విషయమై పూర్వనిర్ణయం మార్పు

బొంబాయి, ఫిబ్రవరి 20: ఉత్తర గుజరాతులో కొబ్బరి పొలములు దిగుమతిపు బొంబాయి ప్రభుత్వమువారు ఒక భారత కంపెనికి కంట్రాక్టు యిచ్చుటకు యిదివరలో నిర్ణయించియుండిరి. ఈ నిర్ణయమును ప్రభుత్వమువారు మార్చుకొని వివిధ కంపెనీలనుండి కొండిగ్లకోర యిచ్చుము నిశ్చయించియున్నారు. ఈ కంట్రాక్టు యిచ్చువిధమును బొంబాయి ఎసెంబ్లీలో ఒక ప్రతిపక్షవర్గ సభ్యుడు విమర్శించియుండెను. ఈ కంపెనీ డైరెక్టరు కేంద్రప్రభుత్వ మంత్రి అల్లుడని ఆతడు చెప్పియుండెను. ప్రభుత్వ సదుద్దేశ్యములను ఎప్పుడూ శంకింపకుండుటకు గాను తమ పూర్వ నిర్ణయమును మార్చుకొనిరని హోంశాఖామంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌గారు నేడు పత్రికాప్రతినిధులతో చెప్పిరి. ఇందువల్ల శాసనలతిక్వసని ఆలస్యమగునని అయనచెప్పెను. యిప్పుడు స్వాధీనమైన ప్రజలను సంతృప్తిపరచుటకు తాము ఇట్లుచేయక తప్పదనిరి. ప్రజావిశ్వాసము ప్రభుత్వమునకు పునాదిరాయినిరి. ఈ కంట్రాక్టిచ్చుటలో ప్రజలక్షేమము, ప్రజాప్రభుత్వమును తాము రక్షించిరనిరి. ఐనప్పటికి బిరుర్యులవచ్చుటచేత యీ కంట్రాక్టు రద్దుచేసి టెండర్లకోర తామనినిర్ణయించిరనిరి.

ఇస్లాంవార్తా సంస్థ

కరాచీ, ఫిబ్రవరి 20: ఒక ఇస్లాంవార్తా సంస్థ నిర్మాణానికి సిఫారసు చేస్తూ ప్రపంచ ముస్లిం మహాసభతాలూకు డెలిగేట్ల సమావేశం నేడొక తీర్మానం ఆమోదించింది. సదరు సమావేశానికి కరాచీలో జనరల్ గ్రాండ్ ముఫ్తీ అమీనుల్ హుసేనీగారు అధ్యక్షత వహించారు.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా ఉన్నది. "ఇప్పుడు ప్రపంచంలోని వార్తాసంస్థలన్నీ ముస్లిమేతరుల చేతనే నడుపబడుతున్నవి. కాగా, ముస్లిం దృక్పథాలను కావలసినంత ఆణగదొక్కడం జరుగుతున్నదే లేదా, ఉపేక్షింప బడుతున్నది. ఇందుకు కారణం అజాగ్రత్తా, అజ్ఞానమే! కాబట్టి ఒక ఇస్లాం వార్తాసంస్థ అవశ్యం స్థాపింప బడవలసియున్నది. దానికి ప్రపంచమంతట శాఖలు కూడ ఏర్పడాలి.

రిజర్వుబ్యాంకు చట్టసవరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రిజర్వుబ్యాంకు చట్టాన్ని సెలెక్టుకమిటీవారి సిఫారసులననుసరించి సవరించడానికి వీలుగా ఒక బిల్లును ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడు ప్రవేశపెట్టారు.

బిల్లుమూలంగా కొంత పరిమితిపైన లక్షణాలు కలిగిన అయినా సెలెక్టుకమిటీవారు ఇందులో చాలా మార్పులుచేశారని, ఇంపీరియల్ బ్యాంకు మొదలు గ్రామీణ పరపతి వరకు అనేక సిఫార్సులు వారు చేశారని బిల్లును ప్రవేశపెడుతూ ఆయన చెప్పారు.

రాజ్యాంగంలో పార్టు 'బి' రాష్ట్రాలను రిజర్వుబ్యాంకుతో అనుసంధించడం బిల్లు మూలపాఠం ఉద్దేశించగా సెలెక్టు కమిటీవారు ఆ రాష్ట్రాలతో ఆలోచించిగాని ఏమీచేసేందుకు వీలులేదని సిఫార్సు చేశారని, అందువల్ల ఆరాష్ట్రాలు ఏదో ఏర్పాటు చేసుకు నేవరకు ప్రస్తుతం కొనసాగుతున్న స్టేట్ వ్యవహారం కొనసాగుతు వుంటుందని ఆర్థికమంత్రి వివరించారు.

రిజర్వుబ్యాంకు చట్టంలో గవర్నర్ అధికారాలను కొద్దిగా మార్చడానికి బిల్లుమూల పాఠంలో ప్రయత్నం గూడా జరుగుతున్నది.

ఇంపీరియల్ బ్యాంకు విషయమై రిజర్వు బ్యాంకు సిఫార్సులు ప్రభుత్వానికి అందాయి. ప్రభుత్వం కొంచెం సావకాశం చిక్కించుకొని, వాటిని పరిశీలించి, తగిన సవరణలు చేస్తుంది.

గ్రామీణ పరపతి విషయంలో ప్రభుత్వం ఒక కమిటీ నియమించింది. ఆకమిటీ సిఫార్సులు ఇంకా సిద్ధంకాలేదు. అవి వచ్చిన తరువాత ఈవిషయంలో ఏమి చేయ వలసి వుంటే, ప్రభుత్వం అపని చేస్తుంది.

ఇంతటితో సభ పూర్తి అయింది. తిరిగి రేపు ఈబిల్లుమీద చర్చకొనసాగుతుంది.

ప్రయాణీకులవల్ల రైల్వేలకు వచ్చిన ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: 1950 డిశంబరు నెలతో అంతమైన తొమ్మిది నెలలకు ప్రయాణీకులవల్ల రైల్వేలకు వచ్చిన ఆదాయం 75 కోట్ల 48 లక్షల రూపాయలు. అంటే నెలకు సగటున 8 కోట్ల 28 లక్షల రూపాయలు అని పార్లమెంటులో నేడు వల్లడి చేయబడింది.

ఈ ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొంటే సాలుకు రైల్వేల ఆదాయం 100 కోట్ల రూపాయల పైచిలుకుగా తేలుతుంది. ఇది 1949-50 నాటికన్న 5 కోట్లున్నూ, 1948-49 నాటికన్న 7 కోట్లున్నూ ఎక్కువ అయినట్లు తేలుతున్నది.

తరగతులవారీగా ఈ 9 నెలల ఆదాయం ఈ విధంగా వుంది. మొదటి తరగతి-2 కోట్ల 3 లక్షలు. రెండవ తరగతి-3 కోట్ల 22 లక్షలు, ఇంటర్ క్లాసు-5 కోట్ల 20 లక్షలు, మూడవ తరగతి 64 కోట్ల 97 లక్షలు.

ఇండియా చైనాల సరిహద్దు గీత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఇండియాకూ చైనాకూ ప్రభుత్వపరంగా సరిహద్దుగా మాహుమ్మా చైనాలో పటాలు ప్రకటించబడినట్లుగా విని దేశంలో ఈమధ్య చాలాగట్టిగా బయలుదేరింది: కాని ఈవిషయమై చైనాప్రభుత్వం సంతృప్తికరంగా సంజాయిషీ ఇవ్వటంతో ఈ ఆందోళన యిప్పుడు పూర్తిగా సమసిపోయినది.

ఇండియాకూ చైనాకూ మధ్య మాక్‌మోహన్ లైనే సరిహద్దుగీత అని, ఏకపక్షముగా భారతి ప్రభుత్వం ఈగీతను ఒక్క అంగుళంకూడ సరిచేయలేదనీ, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అమ్మగ్గ ప్రకటించారు. మాక్‌మోహన్ లైను ప్రధానప్రత్రాకు ఉత్తరంగా 150 మైళ్లు అవతల వుంది.

తెల్లగా ఉతకబడినది...

ప్రకాశవంతముగా ఉతకబడినది...

ఇందుకు సన్‌లైట్ సబ్బే కారణము

SUNLIGHT SOAP

బాదకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉతుకును!

H. 149-169 TL

ఈ అద్భుతమైన పెప్పు

PEPS

రొమ్ము సంబంధమైన జబ్బులు, దగ్గులు, జలుబులు ఇన్‌ఫ్లూయంజాలను పారద్రోలును

పెప్పు బిళ్లలను చప్పరించండి. శ్వాసంద్వారా ఉపిరితిత్తులలోనికి కమ్మని ఔషధసారములు కొమ్ముకొని పోవును. ఆ విధముగా పెప్పు బిళ్లలు అపాయకరమైన క్రిములను సంహరించి, గొంతు, రొమ్ము జబ్బులను శమనపరచును. పెప్పు, జబ్బులను మాన్పి బలము నిచ్చును. అవి ఎడతెగని దగ్గులను పారద్రోలును పెప్పు

PEPS

క్రిమిసంహారకమైన గొంతు, రొమ్ము బిళ్లలు
ఇవి దగ్గులు, జలుబులు, శీతలములు, రాయకొన్న గొంతు, ఇన్‌ఫ్లూయంజా, రొమ్ము పడిశము, యితర రొమ్ము ఊపిరితిత్తుల వ్యాధులకు అద్భుతమైన చికిత్స.

ఏజంట్లు: దాదా అండ్ కో, సైదాపేట్ నాయర్ వీధి, మద్రాసు.

ఇప్పుడు! భోజనమయిన తక్షణమే దంతములను శుభ్రముచేసిన దంతశాస్త్రముననుసరించి

కాల్గేట్ డెంటల్ క్రీము

దంతక్షయమును పూర్తిగా అపును

అంతేగాక దంత శాస్త్రప్రమాణములలో తెల్పినవిధముగా, దంతక్షయమును తదితర మార్గములకంటే ఎక్కువ బాగా నిరోధించును. గొప్పవైన 5 యూనివర్సిటీలలో రెండు సంవత్సరముల పరిశోధన-భోజనమయిన తక్షణమే కాల్గేట్ డెంటల్‌క్రీమును వాడిన వందలకొంది ప్రజల చరిత్రలనుబట్టి కాల్గేట్ విధానము మిక్కిలి బాగా దంతక్షయమును ఆపినట్లు తెలియుచున్నది! ఆరోగ్యమును కాపాడుకొనుటకు తెలిసిన గృహచికిత్స లన్నింటికంటే ఇదే మేలైనది! డాక్టర్లు, ఎక్స్‌రే పరీక్షలు వీటినిబట్టిగూడా కాల్గేట్ విధానము ఎక్కువ మంది ప్రజలకు దంతక్షయమును ఎక్కువగా ఆపినట్లు తులవగుచున్నవి. యీ విషయములు దంతశాస్త్ర చరిత్రలోగూడా అపూర్వమైనవి! అంతకు మించిన విశేషమేమనగా, దంతములలో క్రొత్త తొట్టిలుగూడా ఏంతమాత్రము లేదు! యీ విషయము కాల్గేట్ డెంటల్ క్రీమును వాడిన ప్రతి మగ్గురిలో ఒకరికంటే ఎక్కువమంది ప్రజలలో గమనించబడినది! రెండు సంవత్సరముల పర్యంతములో ఒక క్రొత్త తొట్టిగూడా లేదు!

దంతములు శుభ్రము చేయునప్పుడే
✓దుర్వాసనగూడా పోవుటకు
✓కాల్గేట్ డెంటల్‌క్రీమును వాడి,
✓దంతక్షయము ఆపుటకు సహాయపడుడు.
కాల్గేట్ నైలన్ టూత్‌బ్రష్ కొనుడు.

నైలన్ బ్రష్ ఆకారము చిగుళ్లరపడకు అసువైనది.

COLGATE RIBBON DENTAL CREAM

మీ డబ్బుకు అధికలాభము పొందుడు: పెద్ద సైజు కొనుడు.

DC/10

ప్రతిదినపు పని మీకు ఎల్లప్పుడూ అలసట నిచ్చుచున్నదా?

కారణము మీ ఆహారములో సమపోషణ లేదేమో

మీరు తిను ఆహారము శరీరపుష్టిని సత్తువను కల్గించు సమపోషణను యిచ్చినచో మీకు పూర్ణారోగ్యము కావలసినంత శక్తి నిశ్చయంగా లభించగలవు. శరీరపుష్టిని కల్గించి సామాన్యపు పనిలో క్రియాత్మకమైన సత్తువను మరల యిచ్చుటకు ఈ పోషణ పదార్థములు అవసరము.

కాని కొందరి నిత్యాహారమందు ఈ సమపోషణ లోపించుటచే వారి ఆరోగ్యము, శక్తి క్షీణించుచున్నవి. అట్టివారికి అదనపు ఆహారముగా డాక్టర్లు హార్లిక్స్‌ను సిఫార్సు చేయుచున్నారు. కారణమేమంటే దీనిలో పాలయొక్క శరీరపుష్టినిచ్చు సంపూర్ణ పోషణ మరియు అదనపు సత్తువనిచ్చు పదార్థములు కలవు. పూర్తి మిగడగల ఆవు పాలు దీనికి తోడు గోధుమ మరియు మాల్టెడ్ బార్లీలయొక్క సత్తువనిచ్చు సారములు కలిసి తయారైనదిగావ హార్లిక్స్ నూటికి నూరు పాళ్లు పోషణ.

శుభ వార్త:
హార్లిక్స్ మరల యిప్పుడు తగినంతగా దిగుమతియగుచున్నది. మీరు కొనదారుని విచారించుచుండుడు. కాని, మీకు కావలసినంతా ఇంకనూ లభించనిచో రోగులకు, అశక్తులకు, పాలిచ్చుతల్లులకు, ఎదుగుచున్న బిడ్డలకు అదియిప్పటికీ ప్రథమమున అవసరమని జ్ఞప్తి యుంచుకొనుడు.

హార్లిక్స్

అత్యావశ

మురికి గూడెములు

ఇవి మీ గొప్ప నగరం యొక్క పేరు ప్రతిష్ఠలకు కళంకంగా వున్నట్లయితే వాటిని తొలగించుటలో తోడ్పడుటకు ఇదిగో మీకు అవకాశము. మీకు సాధ్యమైనంత సొమ్ము పెట్టుబడి పెట్టండి. ఈ అభాగ్యులకు సేవచేస్తూనే, మీరు సొమ్ము అర్జించుకొనవచ్చును.

సురక్షితమైన పెట్టుబడి

మద్రాసు కార్పొరేషన్

మద్రాసు కార్పొరేషన్

3-¼% స్లం ఇంప్రూమెంట్ డిబెంచర్లు 1961

1961 పదేండ్ల డిబెంచర్లు జారీచేయ బడుచున్నవి

(వడ్డీ సాలుకు 3¼%)

1961 ఏప్రిల్ 1-వ తేది నాటికి సరికిసరి తీర్చివేయబడును.

1. నిర్ణీతఫారములో టెండర్లు మద్రాసు, పార్కుటౌనులోని, రిస్పన్‌బిల్డింగ్సు నందు, కమీషనరుగారి ఆఫీసులో, మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే 1951 మార్చి 5-వ తేది సోమవారము సా. 3 గం. లవరకు తీసుకొనబడును. సీలు వేసిన కవర్లమీద "మద్రాసు కార్పొరేషన్ 3¼% స్లం ఇంప్రూమెంటు డిబెంచర్లు 1961 కి టెండర్లు" అని సూపర్ స్క్రయిబ్ చేయవలెను.

2. రు 15 లక్షల ఋణము చందాలకు టెండర్లు కోరబడుచున్నవి. సాలుకు 3¼% వంతున వడ్డీ యివ్వబడి, సొమ్ము సరికిసరి 10 యేండ్లలో తీర్చివేయబడును. టెండరుదారులు తాము ఎంత ఇన్యూ ధరకు చందాలు వేయుదురో తెలుపవలెను. రికగ్‌నైజు కాబడిన బ్యాంకులకు, బ్రోకర్లకు ½% అండర్‌రైటింగ్ కమిషను యివ్వబడును.

3. టెండరు పెట్టిన మొత్తములో 5% సొమ్ము టెండర్లతో జతపరిచి పంపవలెను. మిగిలిన మొత్తము అలాటుమెంటు మీద 1-4-1951 లోగా చెల్లించవలెను. సొమ్ము నగదుగా గాని చెక్కు ద్వారా గాని చెల్లించవచ్చును.

4. ఈ ఋణమునకు కావలసిన ప్రమాణము కంటె యెక్కువ మొత్తమునకు చందాలు చేరిన యెడల, చందాదారులకు దామాషాగా అలాటుమెంటు చేయబడును.

5. ఈ ఋణము రు 100 లు నుండి ఒకలక్ష రూపాయలవరకు వివిధ ప్రమాణములలో (denominations) మునిసిపల్ డిబెంచర్ల రూపమున జారీచేయబడును. ఈ డిబెంచర్లు ఎండార్సుమెంటు ద్వారా ట్రాన్సఫరు చేసుకొనవచ్చును.

6. ఋణమునకు టెండర్లు కనీసము రు 5,000/-లకు గాని అంత మొత్తముల గుణకారములలో గాని పంపవలెను.

7. అక్టోబరు 1-వ తేదినయున్నూ ఏప్రిల్ 1-వ తేదినయున్నూ అర్ధ సంవత్సరమున కొకసారి వడ్డీ చెల్లింపబడుచుండును. ఈ వడ్డీకి ఇన్‌కంటాక్సు విధించబడును.

8. ఈ ఋణ తీర్మానమునకు గాను ఒక సింకింగ్ ఫండ్ యేర్పాటుచేయబడి, అందుకు మద్రాసు కార్పొరేషనువారు సాలీనా కొంత మొత్తమును కేటాయించెదరు.

9. మిగిలిన, పూర్తి వివరములకు మద్రాసు కార్పొరేషన్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు వ్రాసికొన్నచో వారు టెండరు ఫారము కాపీలు, టెండరు షరతులు, ఆఫీసు వేళలలో ఎప్పుడైనను సప్లయిచేయుదురు.

సి. నరసింహం,
కమీషనరు, మద్రాసు కార్పొరేషన్.

రిస్పన్‌బిల్డింగ్సు,
మద్రాసు, 21-2-1951.



పెట్టర్ 5 హెచ్.పి. 10 హెచ్.పి.
స్పేర్ సామానుల స్టాకు సిద్ధంగావున్నది.

Petter

మాడర్న్ ఎలెక్ట్రిక్ కంపెనీ,
301, లింగిచెట్టి వీధి,
మద్రాసు.

బ్రాంచీలు: 113, పడమర మాశివీధి, మధురై. 14/5, నవాబుహాకీంరోడ్డు, కోయంబత్తూరు.

ఇండియన్ కాఫీ బోర్డు

1951 మార్చి - పూల్ వేలములు

దిగువ తెలిపినచోట్లలో ఆయా తేదీలయందు పూల్ కాఫీ వేలములు జరుగును.

మైసూరు	—	2—3—1951 శుక్రవారము
బెంగుళూరు	—	14—3—1951 బుధవారము
మెంగుళూరు	—	27—3—1951 మంగళవారము

మైసూరులో 2-3-1951 తేదీన ఉ. 9 గం. లకు ప్రారంభించి, రహస్యపు వేలంపాటలరీతి బహిరంగముగా వేలం పాటలు జరుపబడును. సదరు వేలం పాటలు, నోటీసు బోర్డుమీద ప్రకటింపబడు షరతులకు లోబడియుండును.

రిజిస్టరు కాబడిన డీలర్లు స్వయంగాగాని, వారిపల్ల వ్రాతమూలకమగు అధికారము పొందిన సక్రమమగు ప్రతినిధులద్వారాగాని పాట పెట్టవచ్చును. ఒక ప్రతినిధి ఒక రిజిస్టర్డు డీలరుకంటె ఎక్కువమంది తరపున పాట పెట్టుటకు అనుమతి యివ్వబడదు.

బెంగుళూరు,
19-2-1951.

సి. ఐ. మఛియా,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కువాయిదగ్గు, పుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.

బెంగాల్ కెమికల్
కలకత్తా-బొంబాయి-కాన్పూర్.

ఏజంట్లు: ఎన్. దేశాయ్ గాంధర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

ఆగ్నేయాసియా అభివృద్ధికి ఆర్థిక పథకం

కొలంబో సభ సమాప్తి

కొలంబో, ఫిబ్రవరి 20: దక్షిణ ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సలహా సంఘ సమావేశం నేటితో సమాప్తమైంది.

ఈ సమావేశం అనంతరం విడుదలైన అధికారిక ప్రకటనలో ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరు కొలంబో పథకాన్ని తమ తమ ప్రభుత్వాలు తప్పక బలపరుస్తాయని పునరుద్ఘాటించారని తెలియజేయబడింది.

ఆస్ట్రేలియా ప్రతినిధి, బ్రిటన్ ప్రతినిధి తాము ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని తమ ప్రభుత్వాలు చేకూరుస్తాయని చెప్పారు. ఈ సన్నాహం అమలు జరగడానికి గాను ఈ సమావేశంలో పాల్గొన్న అన్ని దేశాలు తగిన విరాళాలు ఇస్తే, తన ప్రభుత్వం 25 మిలియన్ల (కెనడా) డాలర్లను మొదటి సంవత్సరంలో ఇస్తుందని కెనడా ప్రతినిధి అన్నారు. న్యూజిలాండు ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేయగలదో త్వరలోనే ప్రకటిత మౌతుందని ఆదేశ ప్రతినిధి నల్లడి చేశారు.

అమెరికా ప్రతినిధి కొలంబో పథకాన్ని మెచ్చుకొని, తమ దేశ ప్రభుత్వం ఆయా దేశాలలో కొనసాగిస్తున్న సహాయ కార్యక్రమాలను దీనితో అనుసంధించడాన్ని గూర్చి ఆలోచించ గలదన్నారు.

ఈ పథకం అమలు జరగడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలైన మార్గాలను గూర్చిగూడా ఈ సమావేశంలో చర్చలు జరిగాయి.

ఈ సమావేశానికి పరిశీలకులుగా హాజరైన ప్రతినిధులు ఈ పథకంలో తమ దేశాలు చేరుతాయో? చేరవో? చెప్పలేక పోయారు. కాని, అవి తగిన ఉత్సాహాన్ని చూపుతూ వుంటాయని అన్నారు.

1952 లో కొలంబోలో దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలు ఒక వస్తుప్రదర్శనం జరపాలని సిలోను ప్రతినిధి సూచించారు.

అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సిలోను ప్రతినిధి శ్రీ ఆర్. కుమారస్వామి, ఇది పట్టి ఉద్యోగుల సభకాబట్టి, ఎప్పటి సమాచారాన్ని అప్పుడు బయటపెట్టేందుకు వీలులేకపోయిందన్నారు. మాపైన ప్రభుత్వాలు వున్నాయి. వారు మా సిఫార్సులను అంగీకరిస్తేనేగాని, సమాచారాన్ని బయట పెట్టేందుకు వీలవుండదు. అందువల్ల ఇప్పుడుగాని సర్వసమాచారాన్ని వెల్లడించడం సాధ్యం కాలేదు అన్నారు.

ఆసియా దూరప్రాచ్య రాజ్యాలలో బియ్యంకరువు

లాహోరు, ఫిబ్రవరి 20: ఆసియాలోను, దూరప్రాచ్యంలోని దేశాల్లోనూ వరిధాన్యాల క్షామం తీవ్రంగావున్నదని ఆసియా దూరప్రాచ్యరాజ్యాల ఆర్థిక సహకారవ్యవస్థ ప్రకటించిన ఒక సమీక్షలో వెల్లడిచేశాయి.

ఒక్క ఈ విషయంలోనేగాక, పారిశ్రామికరంగంలో గూడా ఇట్టిక్షామ మేకాన వస్తున్నదని, యుద్ధమూలంగా ఆర్థికంగాగట్టి దెబ్బతిన్న యీ దేశాలు కోలుకోవడం కష్టంగా వున్నదని ఈ సమీక్షలో పేర్కొనబడింది.

అయినా ఈ ప్రాంతం ప్రపంచంలో ఆర్థిక సుస్థితికి చాలా కీలకమైనదని ఈ సమీక్ష పరిణమిస్తున్నది. ఇచ్చటఅనేక ఆహారపదార్థాలు, ముడిపదార్థాలు పండుటమే ఇందుకు కారణం.

వర్తకం విషయంచూసినా, యుద్ధానికి ముందు, ఆ తరువాత చాలా తేడాకన్పిస్తున్నది. యుద్ధాన్పూర్వం ఎగుమతులుచేసే ఈ దేశాలు దిగుమతులకిందదిగాయి. వర్తకంగూడా అప్పుడుజరిగినంతగా జరగడంలేదు. అదీగాక విదేశీ చలామణీచిక్కులు గూడా ఏర్పడ్డాయి. ఆ ద్రవ్యందొరకడం ఇప్పుడు అంత తేలిగ్గాకన్పించడంలేదు. ఇన్ని కారణాల వల్ల ఈ ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధి కుంటుగా నడుస్తున్నది అని ఈ సమీక్షలో విశదం చేయబడింది.

పోతే ఇక ఈ అన్నిదేశాలు ముందుచేయవలసిన పనులుఏమిటో నిశ్చయించుకొని వాటిని ప్లానుప్రకారం కొనసాగించడం మంచిదని ఈ సమీక్ష సూచిస్తున్నది. ఖనిజాలు, లోహాలు, విద్యుచ్ఛక్తి అంతగాలేవన్న బెడద ఇప్పుడు అవసరమని, ఇప్పుడు ఇవి అంతగాలేవని, ముందు ముందుదొరుకుతవన్న నిరాశపనికిరాదని, అదీకాక సాంకేతిక విద్యా నైపుణ్యం ఎక్కువౌతున్నకొద్దీ పరిశ్రమల అభివృద్ధివిషయకంగా ఎన్నోమార్పులు లోచి, ఇప్పుడు అందుకుఅవసరమనుకుంటున్న ఖనిజాలుఅవ్వీ ముందు ముందుఅక్కరలేకనే పోవచ్చునని, ఈ సమీక్ష పేర్కొంటున్నది.

ఈ వారాంతంలో జపాన్ శాంతిసంధి ముసాయిదా

జాన్‌ఫాస్టర్ డలెస్ ప్రకటన

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 20: ఈ వారాంతంలో తాను తిరిగి వాషింగ్టన్ చేరుకొనగానే జపాన్ శాంతిసంధి ముసాయిదా తయారు చేయడం జరుగుతుందని ఆశిస్తున్నట్లు అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్‌ఫాస్టర్ డలెస్ నేడు ప్రకటించారు.

పసిఫిక్ ప్రాంతపు దేశాలలో పర్యటన ముగించుకున్న తరువాత పత్రికా విలేఖరులతో గోష్ఠిలో ఆయన పై విధంగా చెప్పారు. డలెస్ ఈ రోజున న్యూజీలాండు ప్రభుత్వంతో కూడా సంప్రదించారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:-"నా పర్యటన ఫలితంపై నివేదిక సమర్పించగానే దూర ప్రాచ్య రాజ్యాల సంఘం శాంతిసంధి ముసాయిదా తయారు చేస్తుంది.

"దానికు అంగీకార యోగ్యమైన షరతులపైనే సోవియెట్ యూనియన్ కూడా జపాన్‌తో శాంతి సంధి జరుపు కొనవచ్చును. రష్యా వాస్తవంగా ప్రపంచ శాంతినే కోరుతూ ఉన్నట్లయితే ఈ షరతులన్నీ రష్యాకు అంగీకార యోగ్యమైనవే కాగలవు."

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

క్రీడా రంగం

దక్షిణభారత జోనల్ బిలియర్డ్సు

మద్రాసు, ఫిబ్రవరి 22: నెన్నటి రోజు ఆంధ్ర మహాసభవారు నడుపుతున్న దక్షిణ భారత జోనల్ బిలియర్డ్సు టూర్నమెంటులో నిన్న సాయంకాలం ఇ. జమాల్ మహమ్మద్ సి. సద్భావాధినను 476-393 పాయింట్లతో ఓడించెను. స్నూకర్ ఆటలో విజయనగరం రాజకుమార్ టి. సేతురాములను 47-21, 58-23 స్కోరుతోను, బి. ఎస్. కృష్ణమూర్తి జి. రామకృష్ణన్‌ను 76-34, 62-48 స్కోరుతోను ఓడించిరి.

ప్రెస్‌క్లబ్బు టేబుల్ టెన్నిస్

మద్రాసు ప్రెస్ క్లబ్బు టేబుల్ టెన్నిస్‌లో బుధవారంసాయంకాలం ఎం. పి. రాధాకృష్ణ కె. ఎస్. రాజన్‌ను ఓడించి సింగిల్సు ఫైనల్సుకు వచ్చెను. డబుల్సు సెమీఫైనల్సులో ఆర్. నరసింహన్, టి. సీతారామాచారిలు పి. కృష్ణన్, ఎన్. ఆర్. శ్రీనివాసన్‌లను ఓడించిరి.

మద్రాస్ ఫుట్ బాల్ పోటీ

మద్రాసు యునైటెడ్ క్లబ్బువారి ఫుట్‌బాల్ టూర్నమెంటులో బుధవారం సాయంకాలం బెంగుళూరు హిందుస్తాన్ ఎయిర్‌క్రాఫ్టు జుట్టువారు ఎం. ఎస్. ఎం. రైల్వేను రెండుగోలులుచేసి ఓడించిరి.

సహోల్కారుతో ఆడే హైద్రాబాద్ జట్టు

హైద్రాబాద్, ఫిబ్రవరి 22: రంజీట్రాఫీ క్రికెటు టూర్నమెంటు సెమీఫైనల్సులో సహోల్కారు జట్టుతో యీనెల 26 నుండి ఇందూరులో ఆడే హైద్రాబాద్ జట్టు యీ కిందివారినుండి నిర్ణయించబడును. ఇ. బి. ఆయిబారా (కాప్టెన్) భారత్‌చంద్, గులాం అహమ్మద్, దస్తగిరి బుల్కమ్, అలీహుస్సేన్, అలీ అబ్బాస్, ఇబ్రహీంఖాన్, అరిఫ్ రాబానీ, ఫజ్లుద్దీన్, భాగ్యరావు, నిజాం యార్‌ఖాన్, భూపతి, మురళీధర్, రామకృష్ణ.

మద్రాసు రేసులు

మద్రాసు, ఫిబ్రవరి 22: నిన్న గిండీలో జరిగిన గుర్రపుపందెముల ఫలితము లిట్లున్నవి:

పలనిస్టేటు 10 ఫ. 1. ఆనిక్సు, 2. బ్లాక్ అండ్ వైట్, టోట్ రు. 22 గెలుపునకు రు. 20, 18 స్థానములకు.

న్యూజెంట్ గ్రాట్‌స్టేటు 1 మై. 1. రోసోక్, 2. సినిస్టర్, 3. ప్రెయిడ్ హే ఆంటిబ్సు. టోట్ రు. 36 గెలుపునకు. రు. 24, 20, 18 స్థానములకు.

కడపస్టేటు 7 ఫ. 1. బోల్డునాట్, 2. మైఛాన్సు. టోట్ రు. 36 గెలుపునకు రు. 18, 20 స్థానములకు.

మాంబళంస్టేటు 6 ఫ. 1. ప్రెటిఫాస్టు, 2. ది ఏంజల్, 3. కింగ్స్‌డ్రీమ్. టోట్ రు. 70 గెలుపునకు రు. 20, 14, 12 స్థానములకు.

ఆర్కోణంస్టేటు II డివిజన్. 6 ఫ. 1. తైరువర్కున్న, 2. స్టార్ ఆఫ్ సేతు, 3. క్విప్. టోట్ రు. 46 గెలుపునకు రు. 16, 22, 14 స్థానములకు.

ఆర్కోణంస్టేటు I డివిజన్ 6 ఫ. 1. పాప్, 2. ఈస్టర్ రాకెట్, 3. గేబ్రీస్. టోట్ రు. 34 గెలుపునకు. రు. 14, 24, 20 స్థానములకు.

ఆసియారాజ్యాల క్రీడా వ్యాయామ పందెములు

నెహ్రూ సందేశము

ఢిల్లీ, ఫిబ్రవరి 21: ఆసియా రాజ్యాల క్రీడా వ్యాయామపందెములు వచ్చేమాసమునందు ఢిల్లీలో జరుగనున్నవి. ఈపోటీ పందెములకు తన శుభాకాంక్షల ప్రకటించుచు భారత ప్రధాని పండిత జవహరిలాలు నెహ్రూగారు యీక్రింది రీతిగా నొక సందేశమును పల్లడించిరి:

ఇటువంటి క్రీడా వ్యాయామపందెములు అంతర్జాతీయ మైత్రిని సహకారమును పెంపొందించగలవు. ఆసియారాజ్యాల అంతర్జాతీయ క్రీడా వ్యాయామ పందెములను జరుపుట కిదియే మొదటి పర్యాయము. ఈప్రథమ వ్యాయామ పందెములను ఢిల్లీలో జరుపుట మహద్భాగ్యము. ఆసియాఖండంలోని అనేక రాజ్యాలవారు తమ దేశములలోని మేటి ఆటగాండ్లను ఇచటకు పంపుచున్నారు. ఇట్టి వుస్తాదులందరికిని భారతదేశము స్వాగతమొసంగుచున్నది. మన జాతియొక్క దేహబలమును సౌష్ఠవమును వృద్ధిచేయుటకు మనము శ్రద్ధ వహించవలెను. ఇటువంటి పోటీపందెములను ప్రోత్సహించుటవల్లనే అట్టిది సాధ్యమగును. విభిన్న రాజ్యాల యువకులు సమావేశమగుటకు యిట్టి అంతర్జాతీయ పందెములు ఉపకరించును. యుద్ధమేఘాలు ఆవరించుచున్న యీదినములలో వివిధరాజ్యాలమధ్య సహకార సద్భావములను పెంపొందించుటకు మనము ఎక్కువగా కృషిచేయవలెను కనుక, యీపోటీ పందెములను నేను హర్షించుచు సభవారదములను పల్కుచున్నాను. ఈ పందెములలో గెల్చినను ఓడినను పందెములలో పాల్గొనే వారందరు తమ క్రీడా ధర్మమును సక్రమముగా నిర్వర్తించవలెను.

రాష్ట్రపతికి మద్రాస్ సన్మానం

మదరాసు, ఫిబ్రవరి 21: మదరాసుకార్పొరేషను కౌన్సిలువారు రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు యీ నగరానికి వచ్చినపుడు పురజనుల తరఫున సన్మానపత్ర మొసంగుటకు రూ. 2500 ఖర్చు తీర్మానించిరి. సన్మానము స్టాడియములో జరుగును.

నేపాలీ దినపత్రిక

ఖట్మాండు, ఫిబ్రవరి 20: ఖట్మాండులో నేపాలీ భాషలో "ఆవాజ్" పేరుతో ఒక దినపత్రిక ప్రచురణ ప్రారంభమైనది. ఈ పత్రికకు శ్రీ గోవిందబహదూర్ మల్లా, శ్రీ ఎస్. డి. గురుసాన్ సంయుక్త సంపాదకులుగా ఉన్నారు.

నేపాలులో ప్రారంభమైన మొదటి దినపత్రిక ఇదే. "ఆవాజ్" నేపాల్ కాంగ్రెసు విధానాన్ని బలపరుస్తుంది.

అఖిల భారత సంస్కృతి మహాసభ

ఢిల్లీలో మార్చి 15 నుంచి నాలుగు రోజులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: అఖిల భారత సంస్కృతి మహాసభ మార్చినెల 15 వ తేదీ నుంచి 4 రోజులపాటు న్యూఢిల్లీలో జరుగనున్నది.

భారతీయ సంస్కృతి సంఘంవారు దీని నిర్వహణ పైనవేసుకొన్నారు. చారిత్రకమైన ఎర్రకోటకు చెందిన 'దివాన్-ఇ-ఖాస్'లో ఈ మహాసభ జరుగుతుంది. అధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారు దానిని ప్రారంభిస్తారు.

ఇండియాలోని వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 120 మంది ప్రతినిధులు ఈ మహాసభకు రానున్నారు.

కళోత్సవాలూ, సంస్కృతికి సంబంధించిన ప్రదర్శనలూ ఈ మహాసభ కార్యక్రమంలో విశిష్టలక్షణాలుగా ఉంటాయి.

మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు 78(3) శెక్షను నిబంధనలక్రింద నోటీసు.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్‌వారు

1-4-51 తేదీ లగాయతు, అర్థ సం॥ నకు జనరల్ టాక్సు 4½% నుండి 5¼% వరకు హెచ్చించుటకు 7-2-51 తేదీగల 752 నంబరు తీర్మానములో తీర్మానించి యున్నందువల్ల, ఎం. డి. ఎం. ఆక్టు 78 (3) శెక్షన్ నిబంధన క్రింద ప్రజలకు యిందు మూలమున తెలియపరచునదేమనగా, జనరల్ టాక్సు హెచ్చింపుగురించిన ఆక్షేపణలున్ను సలహాలున్ను ఈ నోటీసు ప్రచురణ తేదీ మొదలు 8 రోజులలోపల తీసుకొనబడును. సదరు తేది తరువాత జనరల్ టాక్సు హెచ్చింపును ఖాయపరచుటనుగూర్చి గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ వారిచే ఆలోచింపబడును.

(సం) జే. మోహన్‌రావు,
కమీషనరు.
13-2-51. గుడివాడ మునిసిపాలిటీ.

అతిమూత్రవ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆ రోజు కా రోజు మృత్యువుకు అన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంత కాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ధారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాటితే రెండవ లేక మూడవరోజునుండే, మూత్రంలో చక్కెరతగ్గించి అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది. మారు రోజుల తరువాత మీకు బాగా శేలిక యిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి: ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6—12—0 ఖు.
ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,
పోస్టు బాక్సు నం. 587, కలకత్తా. (A. P.)



మనోల్లాసకరమైన చల్లదన మిచ్చును

FAS-670

ఉత్తమమైన చందనపు నూనె, వేప దీర్చు పట్టే శ్రేష్ఠ కరిగియుండి ఉష్ణప్రదేశాలకు అతయుక్తమైన సబ్బు

PARCO SOAPS & COSMETICS Parco COIMBATORE

SANDAL DE-LUXE

తెర పార్కో సబ్బుల మహారాణి ప్రేమ

PARCO SOAPS & COSMETICS, POST BOX No. 158, COIMBATORE.

Agent: R.N.RAJAN, 43, Bunder Street, Madras-1.

అతి త్వరలో:

మద్రాసు, బెంగుళూరు, హైద్రాబాదు కేంద్రములలో విడుదల!!

శ్రీ దుర్గా పిక్చర్సువారి
భావోద్రేకపూరిత ప్రణయగాథ

బావ్‌రా

రాజ్‌కపూర్, నిమ్మి, K. N. సింగ్, హీరాలాల్, సుందర్, రతన్‌కుమార్, మరియు లలితాపవార్.

★

డైరక్షన్: G. రకేష్
మ్యూజిక్: క్రిష్ణ దయాల్, B. Sc.

బుక్కింగ్ వివరాలకు:
THE FILMIE,
239, DABA GARDENS, WALTAIR, R.S.P.O.